E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు    జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387

PUBLISHED: TELANGANA    సంపుటి :01    సంచిక :169    గురువారం 28 మే 2026    ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్    పేజీలు: 08    వెల :05/-

## జూన్ 2న పే స్కేల్ ప్రకటించండి

### మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఉపాధి హామీ సిబ్బంది




**న్యూస్ డెస్క్, 27 మే (తెలుగు గళం):** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎఫ్‌టీఈ సిబ్బంది తమ చిరకాల డిమాండ్ అయిన పే స్కేల్‌ను రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రకటించాలని సాంకేతిక సహాయకుల సంఘం నేతలు మంత్రి సీతక్కను కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల ప్రతినిధులు తమ సమస్యలు, ఆకాంక్షలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు జూన్ 2న పే స్కేల్ ప్రకటించి వేలాది మంది ఉద్యోగుల జీవితాల్లో కొత్త ఆశలు నింపాలని విజ్ఞప్తి చేశారు.

# నేడే సిద్ధరామయ్య రాజీనామా!

### ఏకైక ఓబీసీ సీఎంను పక్కన పెట్టబోతున్న కాంగ్రెస్.. తెరపైకి కేరళ మోడల్?

**న్యూస్ డెస్క్, 27 మే (తెలుగు గళం):** కర్ణాటక రాజకీయం రసతవత్తరంగా మారింది. సీఎం మార్పుపై ఎలాంటి చర్చ జరగలేదని అధిష్టానం పెద్దలు చెబుతున్నప్పటికీ నేడు సిద్ధరామయ్య తన సీఎం పదవికి రాజీనామా చేయబోతున్నారనే ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. ఈ మేరకు సిద్ధరామయ్య గవర్నర్ అపాయింట్ మెంట్ సైతం కోరారని ఆయన రాజీనామా అనంతరం కొత్త సీఎంగా డీకే శివకుమార్ ఈ నెల 30వ తేదీన ప్రమాణ స్వీకారం చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలను బట్టి సిద్ధరామయ్య స్థానంలో ట్రబుల్ షూటర్ డీకే శివకుమార్‌కు రాష్ట్ర పగ్గాలు అప్పగించేందుకు కాంగ్రెస్ పెద్దలు సిద్ధమయ్యారని అంతా భావిస్తుండగా రాహుల్ గాంధీ వేసిన సరికొత్త వ్యూహం అందరిని ఆశ్చర్యపరిచేలా చేస్తోంది. సీఎం మార్పుతో పాటే మంత్రివర్గాన్ని ప్రక్షాళన చేయాలని ఇందుకోసం కేరళ మోడల్ అనుసరించాలని రాహుల్ గాంధీ ప్రతిపాదించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.




# గర్జించిన మహానాడు

- మంగళగిరిలో టీడీపీ మహాసభల సందడి
- పసుపు పండుగలా మారిన మహానాడు
- చంద్రబాబు ఘాటు రాజకీయ వ్యాఖ్యలు
- 'గొడ్డలి పార్టీని తిరస్కరించాలి'
- యువతకు ఉద్యోగాలే లక్ష్యం
- స్వర్ణాంధ్ర విజన్‌తో టీడీపీ దూకుడు
- ఐటీ నుంచి క్వాంటం దిశగా ఏపీ
- కార్యకర్తలకే పార్టీ తొలి ప్రాధాన్యం
- మహిళలకు 33% సీట్లు: లోకేశ్
- జగన్‌కు లోకేశ్ ఓపెన్ ఛాలెంజ్
- 'మాది గూగుల్.. మీది గొడ్డలి'
- టీడీపీ ఇంట్లో యోధులే పుడతారు
- మహానాడులో రూ.11 కోట్ల విరాళాలు
- హైబ్రిడ్ మహానాడుపై లోకేశ్ కౌంటర్



**న్యూస్ డెస్క్, 27 మే (తెలుగు గళం):** మంగళగిరిలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు-2026 అట్టహాసంగా ప్రారంభమైంది. హైబ్రిడ్ విధానంలో జరుగుతున్న ఈ మహాసభలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పసుపు జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు భారీగా హాజరై మహానాడును పసుపు పండుగలా మార్చేశారు.


సభలో మాట్లాడిన చంద్రబాబు.. మహానాడు కేవలం పార్టీ సమావేశం కాదని, ప్రజలకు భరోసా ఇచ్చే ఉత్సవమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే "గొడ్డలి పార్టీ"ని ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. "పేదలకు కావాల్సింది సంక్షేమం.. యువతకు కావాల్సింది ఉద్యోగాలు.. రాష్ట్రానికి కావాల్సింది శాంతిభద్రతలు" అంటూ వైసీపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "రక్త చరిత్ర రాసేవారు స్వర్ణాంధ్ర చరిత్ర రాయలేరు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

'వైసీపీ, టీడీపీ బోత్ ఆర్ నాట్ సేమ్'

"వేట కొడవళ్ల నుంచి గొడ్డలి దాకా ఎదగడం వారి విధానం.. ఐటీ నుంచి క్వాంటం దిశగా ఎదగడం మన విధానం" అంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు సభలో హాట్ టాపిక్ అయ్యాయి. ప్రపంచంలో అత్యుత్తమ టెక్నాలజీని ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొస్తామని ప్రకటించిన ఆయన.. 280 ప్రాజెక్టులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. పార్టీ ఫస్ట్ అనే సిద్ధాంతంతోనే టీడీపీ ముందుకెళ్తుందని, కార్యకర్తలను పట్టించుకోని నాయకులను ఉపేక్షించబోమని హెచ్చరించారు.

మిగతాది 2 లో..

## గోదావరి పుష్కరాలపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం




## బాల్క సుమన్‌కు బిగ్ షాక్.. నాంపల్లి స్టేషన్‌లో కేసు నమోదు





## స్థానిక సంస్థల ఎన్నికలపై వైఎస్ జగన్ ఫోకస్

### వైసీపీ ఇంఛార్జిలకు స్ట్రాంగ్ వార్నింగ్




## ఈసీకి సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ సర్ పై సంచలన తీర్పు




**న్యూస్ డెస్క్, 27 మే (తెలుగు గళం):** ఎన్నికల కమిషన్‌కు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) నిర్వహించే అధికారం ఉందని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఆర్టికల్ 324 ప్రకారం ఈసీకి పూర్తి అధికారులు ఉన్నాయి .ఎస్ఐఆర్ విషయంలో ఎన్నికల సంఘం అధికారాలను సుప్రీంకోర్టు సమర్థించింది. సర్ ప్రక్రియ చట్టాలకు గానీ, రాజ్యాంగ నిబంధనలకు గానీ విరుద్ధం కాదని స్పష్టం చేసింది. సర్ చేపట్టాలన్న భారత ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం కీలక తీర్పు వెలువరించింది.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు

### నదుల కాలుష్య నివారణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు

**న్యూస్ డెస్క్, 27 మే (తెలుగు గళం):** వచ్చే ఏడాది జూన్ నెలలో మొదలయ్యే గోదావరి పుష్కరాల నేపథ్యంలో గోదావరితోపాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నదులలో కాలుష్య నివారణే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నదుల్లోని కాలుష్య సమస్యలను గుర్తించి, వాటి నివారణకు తక్షణ చర్యలు చేపట్టడం కోసం అత్యున్నత స్థాయి ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేసింది. ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి శ్రీ పవన్ కల్యాణ్ అధ్యక్షతన రాజమహేంద్రవరంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో అంతర్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలనే ఆదేశాల మేరకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తూ పర్యావరణ, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు.



రాజమహేంద్రవరంలో రెండు రోజులపాటు పర్యటించిన పవన్ కల్యాణ్ స్వయంగా పడవపై ప్రయాణించి నల్లా ఛానల్, ఆంధ్ర పేపర్ మిల్స్ పరిశ్రమల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ పరిశ్రమల నుంచి వస్తున్న రసాయన వ్యర్థాలు, నగర మురుగునీరు నేరుగా గోదావరి నదిలో కలవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

# గర్జించిన మహానాడు
# మంగళగిరిలో టీడీపీ మహాసభల సందడి

మొదటి పేజీ తరువాయి

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ మహానాడు పార్టీ భావజాలానికి ప్రతిబింబమని అన్నారు. అధికారంలోకి వచ్చిన 23 నెలల్లోనే కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చామని, భవిష్యత్తులోనూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు అవకాశాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. "స్వర్ణాంధ్ర విజన్-2047"తో చంద్రబాబు రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నారని, పార్టీలో 63 శాతం యువతకు ప్రాధాన్యత దక్కుతోందని తెలిపారు.

మహిళలకు 33% రిజర్వేషన్.. లోకేశ్ బిగ్ అనౌన్స్‌మెంట్

మహానాడు వేదికగా మాట్లాడిన నారా లోకేశ్ సంచలన ప్రకటన చేశారు. "పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ అయినా కాకపోయినా 2029 ఎన్నికల్లో టీడీపీ తరపున మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తాం" అని ప్రకటించారు. మహిళా సాధికారతకు ఎన్టీఆర్ పునాది వేసారని, అదే దారిలో పార్టీ ముందుకెళ్తుందని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ కాలంలో టీడీపీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తనపై కూడా 23 కేసులు పెట్టారని లోకేశ్ ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు తాను సిద్ధమని, తేదీ-సమయం వైఎస్ జగన్ నిర్ణయించాలని సవాల్ విసిరారు. "మాది గూగుల్.. మీద గొడ్డలి. మాది ఫైటర్ జెట్.. మీది ఫ్యాక్షన్" అంటూ చేసిన వ్యాఖ్యలు సభలో చప్పట్ల వర్షం కురిపించాయి.

'టీడీపీ కార్యకర్తల ఇంట్లో యోధులే పుడతారు'

టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరీ మాట్లాడుతూ మహానాడును "పసుపు సైన్యం గర్జన"గా అభివర్ణించారు. "ప్రతి ఇంట్లో పిల్లలు పుడతారు.. కానీ టీడీపీ కార్యకర్తల ఇంట్లో యోధులు పుడతారు" అంటూ కార్యకర్తల్లో జోష్ నింపారు. అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ లక్ష్యమైతే.. హత్యలు, అవినీతి, దోపిడీ వైసీపీ గుర్తింపుగా మారాయని విమర్శించారు. గత వైసీపీ పాలనలో టీడీపీ నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని ఆరోపించారు.

మహానాడులో విరాళాల వెల్లువ

మహానాడు మొదటి రోజే టీడీపీకి భారీగా విరాళాలు వచ్చిపడ్డాయి. వివిధ నేతలు, పారిశ్రామికవేత్తలు కలిపి ఏకంగా రూ.11 కోట్ల విరాళాలను ప్రకటించారు. ప్రముఖ నేతలు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు రూ.5 కోట్లు విరాళంగా ప్రకటించగా, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి రూ.1.50 కోట్లు అందజేశారు. సానా సతీష్ రూ.1.50 కోట్లు, భాష్యం రామకృష్ణ రూ.1 కోటి విరాళం ఇచ్చారు. పార్టీ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ కూడా విరాళం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న రెండో మహానాడు కావడంతో నేతలు పోటీ పడి మరీ పార్టీకి అండగా నిలుస్తున్నారు.

'హైబ్రిడ్ అయినా.. బ్యాటింగ్ తప్పదు'

హైబ్రిడ్ మోడల్‌పై విమర్శలు చేసిన వారికి కూడా లోకేశ్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. "మహానాడు ఆఫ్‌లైన్ అయినా, హైబ్రిడ్ అయినా టీమ్-11కి బ్యాటింగ్ తప్పదు" అంటూ వైసీపీపై విమర్శలు గుప్పించారు. వివేకానందరెడ్డి హత్య కేసును ప్రస్తావిస్తూ "బాబాయిని గొడ్డలితో చంపింది నిజం కాదా?" అని ప్రశ్నించారు.

మొత్తంగా మహానాడు-2026 వేదికగా టీడీపీ శ్రేణులు ఐక్యతను ప్రదర్శించడమే కాకుండా.. మహిళా రిజర్వేషన్లు, అభివృద్ధి, సంక్షేమం, స్వర్ణాంధ్ర లక్ష్యాలతో వచ్చే ఎన్నికలకు పార్టీ దిశానిర్దేశం చేసినట్టుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## ఈసీకి సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్.. సర్ పై సంచలన తీర్పు

మొదటి పేజీ తరువాయి



సీజేఐ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం, ఈ ఏడాది ప్రారంభంలో విస్తృత విచారణల అనంతరం ఈ విషయంలో తీర్పును రిజర్వ్ చేయగా బుధవారం తీర్పును వెలువరించింది. ఖచ్చితమైన, సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనకు సర్ ఒక కీలక అడుగు అని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ ప్రక్రియ రాజ్యాంగానికి కొత్త ఊపిరి పోసే చర్యగా అభివర్ణిస్తూ ఎన్నికల వ్యవస్థ పారదర్శకతను, విశ్వసనీయతను బలోపేతం చేస్తుందని న్యాయస్థానం అభిప్రాయపడింది. సుప్రీంకోర్టు వెలువరించిన ఈ తీర్పుతో దేశవ్యాప్తంగా ఈసీ చేపట్టిన ఎస్ఐఆర్ గ్రీన్ సిగ్నల్ పడినట్లైంది.

## గోదావరి పుష్కరాలపై.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం




**న్యూస్ డెస్క్, 27 మే (తెలుగు గళం):** రాష్ట్రంలో వచ్చే ఏడాదిలో గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. దీంతో ఇప్పటినుంచే ప్రభుత్వం దృష్టి సారించింది. గత అనుభవాల దృష్ట్యా ఈసారి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని యోచిస్తోంది. ఇందులో భాగంగా కాలుష్య నియంత్రణను సీరియస్‌గా తీసుకుంది. క్లీన్ అండ్ గ్రీన్ నెస్ లో నిర్వహించాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. గోదావరి ప్రాంత ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాన్ని ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తోంది. సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తోంది. గోదావరి పుష్కరాలపై దిశానిర్దేశం చేస్తోంది.

గోదావరి పుష్కరాలు-2027పై కీలక నిర్ణయం

అయితే తాజాగా గోదావరి పుష్కరాలు-2027 పై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గోదావరి సహా ప్రధాన నదుల కాలుష్య నియంత్రణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. పవన్ కల్యాణ్ ఆదేశాలతోపర్యావరణ, ఆటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అలాగే నదుల కాలుష్య నివారణపై కార్యచరణ సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించినట్లు సమాచారం. వివిధ శాఖల హెచ్‌వోడీలకు నోడల్ అధికారులుగా బాధ్యతలుగా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. దీంతో నదులు కాలుష్య నియంత్రణపై ఈ అధికారులు ఇప్పటి నుంచే రంగంలోకి దిగనున్నారు.

# బాల్క సుమన్‌కు బిగ్ షాక్..
# నాంపల్లి స్టేషన్‌లో కేసు నమోదు




**న్యూస్ డెస్క్, 27 మే (తెలుగు గళం):** బిఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ బాల్క సుమన్ కు బిగ్ షాక్ తగిలింది. తెలంగాణలో మిలిటెంట్ ఉద్యమం రావాలని, బీఆర్ఎస్ కార్యకర్తలు మిలిటెంట్లలా పనిచేయాలని చేసిన వ్యాఖ్యలపై నాంపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైనట్లు తెలుస్తుంది. మంగళవారం జరిగిన ఓ ప్రెస్ మీట్ లో బాల్క సుమన్ మాట్లాడుతూ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. దీనిపై హైదరాబాద్ కాంగ్రెస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తుంది. కాగా ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే మంగళవారం బాల్క సుమన్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అందులో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు ఎవరూ నిరసనల్లో పాల్గొనడం లేదని, కార్యకర్తలే మన కార్యకర్తలే మిలిటెంట్ దాడులు చెయ్యాలి. భారత ప్రభుత్వ ఆస్తులు తగలబెట్టాలి. ఆఫీసులు కాలబెట్టాలి అంగడి అంగడి చేసి నాశనం చేయాలి. మిలిటెంట్ లెక్క దాడులు చేయాలి. రైలు పట్టాలు కోసి పడేయాలి. సింగరేణి ఆఫీసులను తగలబెట్టండంటూ చేసిన వ్యాఖ్యలు వీడియో వైరల్ గా మారింది. దీనిపై స్పందిస్తున్న నెటిజన్లు బీఆర్ఎస్, బల్క సుమన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై వైఎస్ జగన్ ఫోకస్..
## వైసీపీ ఇంఛార్జిలకు స్ట్రాంగ్ వార్నింగ్

**న్యూస్ డెస్క్, 27 మే (తెలుగు గళం):** స్థానిక సంస్థల ఎన్నికలకు ఏపీలో రాజకీయ పార్టీలు సమాయత్తమవుతున్నాయి. త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతూ ఉండటంతో.. విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికలకు శ్రేణులను సిద్ధం చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు కుట్రలను ఎదుర్కొని.. ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ నేతలకు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నేతలు, సమన్వయకర్తలు, ఇంఛార్జిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎలా నడుచుకోవాలనే దానిపై నేతలకు జగన్ పలు సూచనలు చేశారు.

ఈ క్రమంలోనే పరోక్షంగా వార్నింగ్ కూడా ఇచ్చారు వైసీపీ అధినేత. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా పోటీ చేయాలని.. పోటీ చేసే అభ్యర్థికి ఇంఛార్జిలు సహకారం అందించాలని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడైనా ఏకగ్రీవం జరిగితే అది.. ఆ నియోజకవర్గ ఇంఛార్జి వైఫల్యంగా భావిస్తానంటూ జగన్ హెచ్చరించారు.

"ఎన్ని కుట్రలు చేసినా.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలి. ఇది ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోండి. ఎక్కడైనా ఏకగ్రీవం జరిగిందంటే మాత్రం నేను చాలా సీరియస్‌గా తీసుకుంటా. ఇది మళ్లీ మళ్లీ చెప్తున్నా. అలా జరిగితే అది నియోజకవర్గ ఇంఛార్జి ఫెయిల్యూర్‌గానే భావిస్తా. ఇది మీరు గుర్తుపెట్టుకోండి. ఎస్సీలు మనకు అండగా నిలిచే గ్రామాలు ఉన్నాయి. అలాంటి చోట్ల ఆ గ్రామంలోని ఎస్సీల నుంచి క్యాండిడేట్ రావాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలి. వారికి మీరు సహకారం అందించాలి. నాకు వైసీపీ తోడుగా ఉంది, ఇంఛార్జి అండగా ఉన్నారనే ధైర్యం కల్పిస్తే.. అసెంబ్లీ ఎన్నికల్లో వారు మీకు తోడుగా నిలుస్తారు." అని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

మరోవైపు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు ఎవరనే దానిపై ఇప్పటికే ఇంఛార్జులకు స్పష్టమైన అవగాహన ఉంటుందన్న జగన్.. స్థానిక సంస్థల ఎన్నికల కోసం వారిలో నుంచి ఎంపిక చేసి పోటీకి సన్నద్ధం చేయాలని సూచించారు. స్థానిక ఎన్నికలు వచ్చేనాటికి.. చంద్రబాబు ప్రభుత్వం పాలనా వైఫల్యాలకు సంబంధించిన బుక్‌లెట్‌ను.. వైసీపీ గ్రామ, వార్డు స్థాయి యంత్రాంగం ద్వారా, ప్రతి ఇంటికీ చేరవేయాలని.. వాటిపై అవగాహన కల్పించాలన్నారు. వెన్నుపోటు రెండేళ్లు పేరుతో చంద్రబాబు వైఫల్యాలపై రూపొందించిన ఈ బుక్‌లెట్ కాపీలు ప్రతీ ఇంటికీ చేరేలా చూడాలని నేతలకు జగన్ స్పష్టం చేశారపు. చంద్రబాబు వైఫల్యాలపై చర్చ జరిగేలా చేస్తే.. ప్రజలే తిరగబడతారని వైఎస్ జగన్ సూచించారు.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు
## నదుల కాలుష్య నివారణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి



పుష్కరాలకు వచ్చే భక్తులు తాము మురుగు నీటిలో స్నానం చేస్తున్నామనే భావనతో వెళ్లకూడదు. ప్రతి ఒక్కరికీ పవిత్రమైన, స్వచ్ఛమైన గోదావరి జలాల్లో స్నానం చేస్తున్నామనే ఆధ్యాత్మిక అనుభూతి కలగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గోదావరి నదిని కాలుష్య రహితంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసింది. ఈ టాస్క్ ఫోర్స్ నదిలోకి కలిసే మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలను అరికట్టడంతోపాటు, శాశ్వత పర్యావరణ రక్షణ చర్యలను పర్యవేక్షించనుంది.

కమిటీ స్వరూపం

ఈ ప్రత్యేక కమిటీకి పర్యావరణ, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చైర్మన్‌గా వ్యవహరించనుండగా, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. పురపాలక పరిపాలన శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ (సీడీఎంఏ), పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి కమిషనర్, పరిశ్రమల శాఖ కమిషనర్, వ్యవసాయ శాఖ కమిషనర్, మత్స్య శాఖ కమిషనర్, ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ సీఈవో, దేవాదాయ శాఖ కమిషనర్, జలవనరుల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్, గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్-ఇన్-చీఫ్, క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ మిషన్ డైరెక్టర్, గోదావరి పరివాహక ప్రాంత జిల్లాలైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల కలెక్టర్లు సభ్యులుగా ఉంటారు.

కమిటీ ప్రధాన విధులు

ఈ ప్రత్యేక కమిటీ ప్రతి15 రోజులకు ఒకసారి తప్పనిసరిగా సమావేశం అవుతుంది. గోదావరితోపాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నదుల్లోకి కాలుష్యం ఎక్కడెక్కడ నుంచి చేరుతుందో క్షేత్రస్థాయిలో గుర్తిస్తుంది. అంతేకాదు.. గుర్తించిన సమస్యలకు కాలుష్య నియంత్రణ మండలి సూచనల ప్రకారం నివారణ చర్యలను తీసుకుంటూ పనుల ప్రగతిని పర్యవేక్షిస్తుంది. గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు స్వచ్ఛమైన నదీ జలాలను అందించడమే లక్ష్యంగా ఈ టాస్క్ ఫోర్స్ పనిచేస్తుంది.

# లోకంలో లేనివారిపై టీడీపీ దుష్ప్రచారం,
# నీచ రాజకీయాలు : వైఎస్ షర్మిల



**న్యూస్ డెస్క్, 27 మే (తెలుగు గళం):** లోకంలో లేని, సంజాయిషీ ఇచ్చుకోలేని వైఎస్ రాజశేఖర్ రెడ్డి, తాత రాజారెడ్డి పై టీడీపీ దుష్ప్రచారం చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతుందని కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. వారు అంత దుర్మార్గులే అయితే తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు విచారణ జరపలేదు ? ఎందుకు శిక్షించలేదు ? మీకు చేతకాలేదా? అంటూ ట్విటర్ వేదిక ద్వారా ప్రశ్నించారు.

కూటమి అధికారంలోకొచ్చి రెండేళ్లు అవుతుంది. చెప్పుకోదగ్గ విజయాలు లేకనే, పాలన వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు దివంగతులను లాగి టీడీపీ నీచ రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. పగబట్టి తప్పుడు ప్రచారం చేసినంత మాత్రాన ఉత్తములు అయిపోరని, ఆకాశం మీద ఉమ్మేస్తే అది తిరిగి ఎక్కడ పడుతుందో రెండేళ్లుగా అధ్వాన్న పాలన చేసే అపర మేధావులు తెలుసుకోవాలని హితవు పలికారు.

వైఎస్ రాజారెడ్డి సీమలో జరిగిన అరాచకాలు ఎదురించి పేదల పక్షాన నిలబడ్డ వ్యక్తని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి అనే పదాలకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరునామా అని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, రుణమాఫీ, ఉచిత కరెంటు లాంటి పథకాలు వైఎస్సార్‌కే సాధ్యమయ్యాయని తెలిపారు. పోలవరాన్ని మొదలు పెట్టి 33 శాతం పనులు 5 ఏళ్లలో పూర్తి చేస్తే, తర్వాత రెండు సార్లు సీఎంగా ఉన్న చంద్రబాబుకి మిగతా పనుల పూర్తికి చేతకాలేదదని విమర్శించారు.

# దేశంలో ముదురుతున్న ఎండలు
# నేపథ్యంలో ప్రధాని మోడీ కీలక పిలుపు



**న్యూస్ డెస్క్, 27 మే (తెలుగు గళం):** భారతదేశవ్యాప్తంగా గత కొద్ది రోజులుగా ఎండలు దంచికొడుతున్న విషయం తెలిసిందే. అయితే వాతావరణ శాఖ అంచనా మేరకు రాబోయే వారం రోజుల పాటు ఎండలు మరింత పెరగనున్నాయి. ప్రస్తుతం దంచికొడుతున్న ఎండ తీవ్రత (హీట్‌వేవ్), దాని వల్ల ఎదురవుతున్న సవాళ్లను ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎక్స్ వేదికగా దేశ ప్రజలకు కీలక విజ్ఞప్తి చేశారు. ఈ కఠినమైన వాతావరణంలో ప్రతి ఒక్కరూ సాధ్యమైనన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజలు ఎల్లప్పుడూ శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా నీళ్ల బాటిల్ వెంట తీసుకెళ్లాలని సూచించారు. వీటితో పాటు, ఇలాంటి క్లిష్టమైన వాతావరణంలో మన చుట్టుపక్కల ఉండే ఇతరులకు, శ్రామికులకు, దారినపోయే వారికి కనీసం ఒక గ్లాసు మంచి నీళ్లు ఇచ్చి సహాయం చేయాలని, ఈ చిన్న మానవత్వపు సహాయం ఎంతో మేలు చేస్తుందని ప్రధాని మోడీ ఈ సందర్భంగా దేశ ప్రజలకు గుర్తుచేశారు.

## నేడే సిద్ధరామయ్య రాజీనామా!..ఏకైక ఓబీసీ సీఎంను పక్కన పెట్టబోతున్న కాంగ్రెస్.. తెరపైకి కేరళ మోడల్?

మొదటి పేజీ తరువాయి

ఏకైక ఓబీసీ సీఎంకు పదవి దూరం:

రాహుల్ గాంధీ గత ఎన్నికల నుంచి సామాజిక న్యాయం నినాదంతో ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సీఎంగా ఉన్న ఏకైక ఓబీసీ ముఖ్యమంత్రిని సిద్ధరామయ్యను ఆ పదవి నుంచి తప్పించాల్సి రావడం రాహుల్ గాంధీ నినాదానికి ఇదో కీలక పరిణామంగా మారనుంది. ఈ నేపథ్యంలో పార్టీకి డ్యామేజ్ జరగకుండా చూసేందుకు రాహుల్ గాంధీ తన 'సామాజిక న్యాయం' నినాదాన్ని కొత్త కేబినెట్‌లో బలంగా అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న మంత్రివర్గంలో 25 మంది మంత్రులను పక్కన పెట్టి వారి స్థానంలో కొత్తవారికి అవకాశం ఇవ్వాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. నూతన కేబినెట్ కూర్పులో దళితులు, ఓబీసీలు, మైనారిటీలకు పెద్ద పీట వేయాలని తద్వారా సిద్ధరామయ్యకు బలమైన మద్దతుగా ఉన్న 'అహిందా' (దళితులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీల కూటమి) ఓటు బ్యాంకు చేజారిపోకుండా చూసుకోవాలనేది హైకమాండ్ ప్లాన్ గా తెలుస్తోంది.

కర్ణాటకలో కేరళ మోడల్!:

రాబోయే 2028 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని యువ ఓటర్లను ఆకర్షించేందుకు కేబినెట్‌లో యువ ముఖాలకు ఎక్కువ అవకాశం ఇవ్వాలని రాహుల్ గాంధీ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం 'కేరళ మోడల్'ను అనుసరించాలని నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవల కేరళలో కొత్తగా కొలువుదీరిన యూడీఎఫ్ ప్రభుత్వంలోయూత్ కాంగ్రెస్ నేపథ్యం ఉన్న యువ నాయకులకు మంత్రి పదవులు ఇచ్చినట్లుగానే కర్ణాటకలోనూ యువ నేతలకు అవకాశం కల్పించి కేబినెట్ స్థానం కోల్పోబోతున్న మంత్రులకు పార్టీ సంస్థాగత బాధ్యతలు అప్పగించాలనే ఆలోచనతో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది.

ఇద్దరు డిప్యూటీ సీఎంలు:

ప్రస్తుతం కర్ణాటకలో సీఎంగా సిద్ధరామయ్య కొనసాగుతుండగా డిప్యూటీ సీఎంగా డీకే శివకుమార్ వ్యవహరిస్తున్నారు. అయితే కొత్త ప్రభుత్వం ఏర్పడితే ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలనే ప్రతిపాదన సిద్ధ రామయ్య వర్గం నుంచి బలంగా వినిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఒకటి దళిత నేతకు ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు కర్ణాటక చరిత్రలో దళిత ముఖ్యమంత్రి లేని నేపథ్యంలో ఒక డిప్యూటీ సీఎం పదవిని ఇవ్వడం ద్వారా ఆ సామాజిక వర్గానికి సానుకూల సందేశం పంపాలని పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇద్దరు డిప్యూటీ సీఎంల ప్రతిపాదనను డీకే శివకుమార్ వర్గం మాత్రం అంగీకరించడం లేదని తెలుస్తోంది.

# జూన్ 2న పే స్కేల్ ప్రకటించండి
# మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఉపాధి హామీ సిబ్బంది




**న్యూస్ డెస్క్, 27 మే (తెలుగు గళం):** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎఫ్‌టీఈ సిబ్బంది తమ చిరకాల డిమాండ్ అయిన పే స్కేల్‌ను రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రకటించాలని సాంకేతిక సహాయకుల సంఘం నేతలు మంత్రి సీతక్కను కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల ప్రతినిధులు తమ సమస్యలు, ఆకాంక్షలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు జూన్ 2న పే స్కేల్ ప్రకటించి వేలాది మంది ఉద్యోగుల జీవితాల్లో కొత్త ఆశలు నింపాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా ఉపాధి హామీ పథకంలో సేవలందిస్తున్న సాంకేతిక సహాయకులు తగిన గుర్తింపు, ఉద్యోగ భద్రత కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం అమలులో ఉన్న ఉపాధి హామీ పథకం త్వరలో మారబోతున్న నేపథ్యంలో, మహాత్మా గాంధీ పేరు మీద కొనసాగుతున్న పథకంలోని ఉద్యోగులకు ఈ మార్పునకు ముందే పే స్కేల్ ప్రకటిస్తే అది చారిత్రాత్మక నిర్ణయంగా నిలుస్తుందని వివరించారు.

## అది చేసి చూపకపోతే వచ్చే ఎన్నికల్లో పోటీ కూడా చేయను..కేటీఆర్ కు మంత్రి పొంగులేటి కౌంటర్




**న్యూస్ డెస్క్, 27 మే (తెలుగు గళం):** 'హైదరాబాద్ నగరంలో రేవంత్ రెడ్డి ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు చూపిస్తే నేను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటాను' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. జీహెచ్ఎంసీ ప్రాంతంలో మా ప్రభుత్వం బీఆర్ఎస్ కంటే ఎక్కువ ఇండ్లు కడితేనే వచ్చే ఎన్నికల్లో నేను పోటీ చేస్తానని, చెప్పినట్లు మేము ఎక్కువ ఇండ్లు కట్టి చూపిస్తే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉండేందుకు కేటీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో హౌసింగ్ శాఖనే పూర్తిగా డిస్మాండిల్ చేశారని, ఏనాడైనా పేదవారి ఆలోచనలను పరిగణలోకి తీసుకున్నారా అని నిలదీశారు. బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కంటే ఎక్కువ సంఖ్యలో ఈ రెండున్నరేళ్లలో కట్టి చూపిస్తామన్నారు. పార్టీలు, కులాలకు అతీతంగా ప్రతి నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని పేదలు నివసించే ప్రాంతంలోనే ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. ఇందుకోసం ఎంత ఖర్చైనా ప్రభుత్వం భరిస్తుందన్నారు.

## రమాబాయి ఆత్మస్థైర్యం మహిళలకు ఆదర్శం

తెలుగు గళం న్యూస్ కర్నూలు మే27



కర్నూలులోని మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో మాతా రమాబాయి అంబేద్కర్ 91వ వర్థంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి పాల్గొని మాతా రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ రమాబాయి ఆత్మస్థైర్యం మహిళలందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.అనంతరం నంది విజయలక్ష్మి మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప వ్యక్తిత్వం వెనుక రమాబాయి చేసిన త్యాగాలు, సహనం, కష్టసహనమే ప్రధాన కారణమని అన్నారు.అంబేద్కర్ ఉన్నత చదువుల కోసం లండన్ వెళ్లిన సమయంలో కుటుంబ బాధ్యతలన్నింటినీ రమాబాయి ఒంటరిగా భుజాన వేసుకుని ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని తెలిపారు.పిల్లలు ఆకలి, అనారోగ్యాలతో బాధపడిన దుర్భర పరిస్థితుల్లో కూడా ఆమె అంబేద్కర్‌కు మనోధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించిందని కొనియాడారు. బహుజన సమాజ అభ్యున్నతికి అంబేద్కర్ ఎంత కృషి చేశారో, ఆ కృషికి బలమైన అండగా రమాబాయి నిలిచారని పేర్కొన్నారు.రమాబాయి త్యాగాల ప్రతిరూపమే అంబేద్కర్ విజయమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల లక్ష్మి, ఎర్రం లక్ష్మి దేవి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఐఎన్టీయూసీ నాయకులు....

**-నూతన వధూవరులను ఆశీర్వదించిన రజాక్ , క్రాంతి కుమార్...**



సత్తుపల్లి,ఆర్ సి,మే27(తెలుగుగళం) న్యూస్:

సత్తుపల్లి జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ సంక్షేమ అధికారి కావ్య సోదరుడి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఐఎన్టీయూసీ నాయకులు ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు నాగేశ్వరరావు , సీతారామరాజు , రషీద్ , మోహన్ , రఫీ , అమ్రోస్ , వినోద్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మధుకర్ అయ్యగారి తల్లి వర్ధంతికి హాజరైన టిస్కాబ్ మాజీ చైర్మన్



తెలుగు గళం న్యూస్,ఐనవోలు/మే 27

హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో మధుకర్ అయ్యగారి తల్లి సరస్వతి ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిస్కాబ్ మాజీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,మధుమతి దంపతులు పాల్గొని సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మాజీ ఎంపీటీసీ పుల్యాల జ్యోతి రాజ్ రెడ్డి, నాయకులు చందర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.


## ప్రపంచ శాంతికి ఏకేశ్వరోపాసన, పరస్పర సోదరభావమే మార్గం

**-- అహ్మదియ్యా ముస్లిం జమాత్ అంతర్జాతీయ అధినేత హజ్రత్ మీర్జా మస్రూర్ అహ్మద్**


**-- వైభవంగా అహ్మదియ్యా కమ్యూనిటీ 118వ 'ఖిలాఫత్ దినోత్సవం'**

తెలుగు గళం న్యూస్ లండన్/ఖాదియాన్ మే27

ప్రపంచంలో నిజమైన శాంతిని నెలకొల్పడానికి, ప్రజలందరూ ఒకే దేవుడిని విశ్వసించడం మరియు ఆచరించడమే ఏకైక మార్గమని అహ్మదియ్యా ముస్లిం జమాత్ అంతర్జాతీయ అధినేత హజ్రత్ మీర్జా మస్రూర్ అహ్మద్



(ఐదవ ఖలీఫతుల్ మసీహ్) పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా అహ్మదియ్యా ముస్లిం కమ్యూనిటీ 118వ 'ఖిలాఫత్ దినోత్సవాన్ని' పురస్కరించుకుని ఆయన ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు.?ఈ సందర్భంగా సంస్థ ప్రెస్ అండ్ మీడియా ఇన్‌ఛార్జ్ తారిఖ్ అహ్మద్ ఒక ప్రకటనలో ఖిలాఫత్ ప్రాముఖ్యతను వివరించారు. 118 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక నాయకత్వ వ్యవస్థ (ఖిలాఫత్), ప్రస్తుతం ఐదవ ఖలీఫా నేతృత్వంలో ప్రపంచవ్యాప్తంగా శాంతి మార్గంలో విజయవంతంగా ముందుకుసాగుతోందని తెలిపారు.మానవాళి సేవకే ప్రాధాన్యం



అహ్మదియ్యా ముస్లిం సమాజ వ్యవస్థాపకులు హజ్రత్ మీర్జా గులాం అహ్మద్ (ఖాదియాన్) ఆశయాల సాధన కోసమే ఈ వ్యవస్థ నిరంతరం శ్రమిస్తోందని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.దేవునికి, మానవాళికి మధ్య బలమైన బంధాన్ని ఏర్పరచడం, ప్రజల్లో ప్రేమ, కరుణ, సోదరభావాలను పెంపొందించడమే ఈ సంస్థ ముఖ్య ఉద్దేశమని వివరించారు.

**యుద్ధ మేఘాల వేళ శాంతి పిలుపు**

ప్రస్తుతం ప్రపంచం మూడో ప్రపంచ యుద్ధం ముంగిట్లోకి వేగంగా దూసుకుపోతున్న తరుణంలో, అంతర్జాతీయ శాంతి భద్రతలపై ఖలీఫా ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో జర్మనీ, కెనడా దేశాల్లో ఆయన చేసిన ప్రసంగాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు."నిజమైన శాంతి స్థాపన జరగాలంటే, సర్వోన్నతుడైన భగవంతుడిని గుర్తించి, ఆయన పట్ల ప్రేమను హృదయాలలో నింపుకోవాలి. ప్రజల మధ్య నిష్పక్షికత, న్యాయం మరియు సమానత్వం ఉండాలి. తన కోసం ఏది కోరుకుంటాడో, ఇతరుల కోసమూ దాన్నే కోరుకోవాలన్న ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) బోధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని హజ్రత్ మీర్జా మస్రూర్ అహ్మద్ పేర్కొన్నారు.స్వలాభం కోసం కాకుండా ప్రపంచ శ్రేయస్సు కోసం విశాల దృక్పథంతో పనిచేసినప్పుడే శాంతి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.ఖిలాఫత్ దినోత్సవం సందర్భంగా ప్రపంచాన్ని శాంతి నిలయంగా మార్చాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న అహ్మదీయులందరూ ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు మీడియా ఇన్‌ఛార్జ్ తారిఖ్ అహ్మద్ తెలిపారు

## ఆర్టీసీ డ్రైవర్ అశోక్ పై చర్యలు ఆపాలి

**వడ్లు కొనమన్నందుకు డ్రైవర్‌పై వేటు అన్యాయం-ఆరూరి రమేష్**

తెలుగు గళం న్యూస్,వర్ధన్నపేట/మే 27

వరంగల్ జిల్లా వర్ధన్నపేట.ఒకపెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ జగిత్యాలలో మంత్రి అడ్లురి లక్ష్మణ్,ఎమ్మెల్యేలు ధర్నా చేస్తుండగా 'ముందు వడ్లు కొనండి' అని చెప్పినందుకు జగిత్యాల డిపో ఆర్టీసీ డ్రైవర్ అశోక్ పై వేటు వేయడం అన్యాయమని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు.కార్మికులకు ప్రజల పక్షాన మాట్లాడే ట్రేడ్ యూనియన్ హక్కులు ఉంటాయని, మూర్ఖంగా



వ్యవహరించడం బాధాకరమని మండిపడ్డారు. ఏ రాజకీయ పార్టీని విమర్శించలేదని, రైతుల గురించే మాట్లాడానని డ్రైవర్ అశోక్ చెప్పినా ఆర్టీసీ ఆర్ఎం రిమూవల్ లెటర్ ఇచ్చి డ్యూటీకి రావద్దనడం కార్మిక హక్కుల ఉల్లంఘనే అని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మంత్రిగారికి తెలియదా అని ప్రశ్నించారు.ప్రజా సమస్యలపై మాట్లాడడం కనీస బాధ్యతగా భావించిన డ్రైవర్ అశోక్‌ను అభినందిస్తున్నామని,వెంటనే అతనిపై చర్యలు నిలిపివేసి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శ్రీరాం రమేష్ మృతికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సంతాపం

**ఆంధ్రజ్యోతి రిపోర్టర్ హఠాన్మరణం - ఎమ్మెల్యే దిగ్భ్రాంతి**

**జర్నలిస్ట్ శ్రీరాం రమేష్ మృతి మీడియాకు తీరని లోటు**

తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/మే 27

వరంగల్ జిల్లా:వర్ధన్నపేట టౌన్‌కు చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ శ్రీరాం రమేష్ గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందిన వార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు.జర్నలిజం రంగంలో నిబద్ధతతో పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన రమేష్ మరణం మీడియా రంగానికి తీరని లోటని అన్నారు. వారి సేవలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు.శ్రీరాం రమేష్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని దేవుడిని ప్రార్థించారు.



## సత్తుపల్లి ఏరియా స్ట్రక్చర్ కమిటీ సమావేశం.



**ఏరియా ఉద్యోగుల సమస్యలపై చర్చించిన ఐఎన్టీయూసీ**

సత్తుపల్లి, ఆర్ సి,మే27(తెలుగుగళం) న్యూస్ : సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం స్ట్రక్చర్ సమావేశం జి.ఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించారు.సత్తుపల్లి ఏరియా పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏరియా అధికారులతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో ఐ.ఎన్.టి.యూ.సీ నాయకులు కోరారు.స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా సత్తుపల్లి ఉద్యోగుల నివసించే కాలనీలో కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపు మరియు చుట్టు లైటింగ్ ఏర్పాటు చేయాలని , జే.వి.ఆర్ ఓసి లో నూతన మిషనరీ ఏర్పాటు , ఐ.ఈ.డి స్టడీ ప్రకారం సత్తుపల్లి ఏరియా లో మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ల సర్దుబాటు , జే.వి.ఆర్ సి.హెచ్.పి సైలో బంకర్ లిఫ్టులు మరమ్మత్తులు చేపించాలని మరియు డిస్పెన్సరీ లో గైనకాలజిస్ట్ డాక్టర్ను నియమిస్తూ డిస్పెన్సరీ ఉద్యోగులకు పార్కింగ్ షెల్టర్ , ఆర్వో వాటర్ ప్లాంట్ , రెస్ట్ హాల్ ఏర్పాటు మరియు డిస్పెన్సరీని అన్ని వసతులతో కూడిన ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలని కోరారు.ప్రాతినిధ్య సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేస్తుందని , ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధనలో సహకరించారో ఇకముందు కూడా సహకరించి సంస్థ పురోఅభివృద్ధిలో తోడ్పడాలని జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు బొల్లం శ్రీనివాస్ ( ఎస్ ఓ టు జి.ఎం ) , రామ కృష్ణ ( ఎ జి ఎం సివిల్ ) , తిరుపతి ( పర్సనల్ ఆఫీసర్ ) , ప్రహ్లాద్ ( ప్రాజెక్ట్ ఆఫీసర్ , జే.వి.ఆర్ ఓసి ) , సునీల్ వర్మ ( ప్రాజెక్ట్ ఆఫీసర్ , కిష్టారం ఓసి ) , శ్రీనివాస్ రావు ( ప్రాజెక్ట్ ఇంజినీర్ ) , సోమశేఖర్ ( డీజీఎం , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) , రాజేశ్వరరావు ( మేనేజర్ , జే.వి.ఆర్ ఓసి ) , రామకృష్ణ ( మేనేజర్ , కిష్టారం ఓసి ) , అభిలాష్ ( సెక్యూరిటీ ఆఫీసర్ ) , సివిల్ ఇంజనీర్ రవికుమార్ , నరసింహారావు ( ఏ సీ.ఎమ్.ఓ , డిస్పెన్సరీ ) , సివిల్ అధికారులు నవీన్ , ఇతర అధికారులు , ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘం నాయకులు క్రాంతి కుమార్ , రాజేందర్ , వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రేపు కొమ్మిపాడు గ్రామంలో పల్లె వీక్షణ



నెల్లూరు జిల్లా కలెక్టరేట్ (తెలుగు గళం):-ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వినూత్నంగా చేపట్టిన "పల్లె వీక్షణ" కార్యక్రమం ఈనెల 29న (శుక్రవారం) సైదాపురం మండలం కొమ్మిపాడు గ్రామంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కొమ్మిపాడు గ్రామపంచాయతీ పరిధిలో జలధార--జలహారతి కార్యక్రమంలో భాగంగా అటవీ ప్రాంతం నుంచి రమణయ్య గార్డెన్ వరకు చేపట్టిన ఫీడర్ ఛానల్ పనులను కలెక్టర్ పరిశీలించనున్నారు. అలాగే పీఆర్ సీసీ రోడ్డు పనులు, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను సందర్శించనున్నారు. గ్రామంలో చెత్త సేకరణ, తడి--పొడి వ్యర్థాల వేరు చేసే విధానంపై ఇంటింటికి వెళ్లి ప్రజలతో కలెక్టర్ మాట్లాడనున్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం, గ్రామ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అందుతున్న సేవలను సమీక్షించనున్నారు. రైతు సేవా కేంద్రంలో ఛాంపియన్ రైతులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించనున్నారు. రైతులకు పీఎండీఎస్ కిట్ల పంపిణీతో పాటు సహజ వ్యవసాయ వనరుల ప్రదర్శనను పరిశీలించనున్నారు.పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగ్రాస విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనుండగా, పశుసంవర్ధక రంగంలో ముందున్న రైతులతో కూడా కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడనున్నారు.

ఈ పర్యటనలో భాగంగా గ్రామ ప్రజలతో కలెక్టర్ నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు.

# పంట వ్యర్థాలను కాల్చవద్దు

## నేల ఆరోగ్యంపై పంట వ్యర్థాలను కాల్చడం వల్ల కలిగే ప్రభావం



తెలుగు గళం న్యూస్,పర్వతగిరి/మే 27

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ..పంట కోత తర్వాత పొలంలో మిగిలిపోయిన వరి, గోధుమ లేదా మొక్కజొన్న గడ్డి వంటి పంట అవశేషాలను తగలబెట్టడాన్నే పంట వ్యర్థాలను కాల్చడం అంటారు. ఇది పొలాలను త్వరగా శుభ్రం చేయడానికి ఒక మార్గం అయినప్పటికీ, నేల ఆరోగ్యం మరియు పర్యావరణంపై దీనికి అనేక హానికరమైన ప్రభావాలు ఉన్నాయి. నేల ఆరోగ్యంపై ప్రధాన ప్రభావాలు 1. సేంద్రియ పదార్థం నష్టం కాల్చడం వల్ల పంట వ్యర్థాలలో ఉండే విలువైన సేంద్రియ కార్బన్ నశిస్తుంది. నేలలోని సేంద్రియ పదార్థం వీటికి అవసరం: నేల సారవంతం నీటి నిలుపుదల మంచి నేల నిర్మాణం సూక్ష్మజీవుల కార్యకలాపాలు ఫలితం: నేల సారహీనంగా మారి, క్షీణతకు ఎక్కువగా గురవుతుంది. 2. ప్రయోజనకరమైన సూక్ష్మజీవుల నాశనం కాల్చడం వల్ల ఏర్పడే అధిక ఉష్ణోగ్రతలు వీటిని చంపుతాయి: ప్రయోజనకరమైన బ్యాక్టీరియా శిలీంధ్రాలు వానపాములు ఇతర నేల జీవులు ఈ జీవులు వీటికి సహాయపడతాయి: పోషకాల చక్రం నత్రజని స్థాపన సేంద్రియ పదార్థాల విచ్ఛిన్నం ఫలితం: జీవ కార్యకలాపాలు తగ్గి, నేల ఉత్పాదకత క్షీణిస్తుంది. 3. పోషకాల నష్టం కాల్చడం వల్ల ప్రధాన పోషకాల నష్టం జరుగుతుంది: నత్రజని ఎక్కువగా వాతావరణంలోకి ఆవిరైపోతుంది గంధకం వాయువుల రూపంలో నష్టపోతుంది ఫాస్ఫరస్ మరియు పొటాషియం పాక్షికంగా నష్టపోతాయి దీనివల్ల రసాయన ఎరువులపై ఆధారపడటం పెరుగుతుంది. 4.నేల నిర్మాణంలో క్షీణత పదేపదే కాల్చడం వల్ల:నేల కణాల కలయిక తగ్గుతుంది నేల గట్టిగా, కుదించుకుపోతుంది కోత ప్రమాదం పెరుగుతుంది ఫలితం: వేర్ల పెరుగుదల సరిగా ఉండదు మరియు నీరు భూమిలోకి ఇంకడం తగ్గుతుంది. 5.తేమ నిలుపుదల తగ్గడం పంట అవశేషాలు సాధారణంగా మల్చ్‌గా పనిచేసి తేమను నిల్వ చేస్తాయి.కాల్చిన తర్వాత: నేల త్వరగా ఆరిపోతుంది బాష్పీభవనం పెరుగుతుంది నీటిపారుదల అవసరం పెరుగుతుంది 6.నేల ఉష్ణోగ్రత పెరగడం కాల్చిన పొలాలలో తరచుగా ఇవి జరుగుతాయి: ఆకస్మిక ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు నేల ఉపరితల జీవావరణానికి నష్టం ఇది విత్తనాల మొలక మరియు వేర్ల అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. పర్యావరణ ప్రభావాలు పంట గడ్డి కాల్చడం వల్ల ఈ క్రిందివి కూడా కలుగుతాయి: వాయు కాలుష్యం పొగమంచు ఏర్పడటం గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు మానవ శ్వాసకోశ సమస్యలు విడుదలయ్యే ప్రధాన వాయువులు: కార్బన్ డయాక్సైడ్ మీథేన్ నైట్రస్ ఆక్సైడ్ పంట గడ్డి కాల్చడానికి మెరుగైన ప్రత్యామ్నాయాలు సుస్థిరమైన పంట అవశేషాల నిర్వహణ పద్ధతులు మల్చింగ్ పంట అవశేషాలను పొలం ఉపరితలంపైనే వదిలివేయండి. కంపోస్టింగ్ పంట అవశేషాలను సేంద్రియ ఎరువుగా మార్చండి. మట్టిలో కలపడం సేంద్రియ పదార్థాన్ని మెరుగుపరచడానికి పంట అవశేషాలను మట్టిలో కలపండి. హ్యాపీ సీడర్ /సూపర్ సీడర్ వాడకం పంట అవశేషాలను కాల్చకుండా విత్తనాలు వేయడానికి అనుమతిస్తుంది. బయో-డీకంపోజర్ స్ప్రేలు పంట అవశేషాల కుళ్ళిపోవడాన్ని సహజంగా వేగవంతం చేస్తాయి. ముగింపు పంట గడ్డి కాల్చడం స్వల్పకాలంలో సమయం మరియు శ్రమను ఆదా చేసినప్పటికీ, ఇది నేల సారవంతాన్ని,సూక్ష్మజీవుల జీవితాన్ని మరియు దీర్ఘకాలిక వ్యవసాయ సుస్థిరతను తీవ్రంగా దెబ్బతీస్తుంది. పంట అవశేషాల నిర్వహణ పద్ధతులను పాటించడం వల్ల నేల ఆరోగ్యం, పంట ఉత్పాదకత మరియు పర్యావరణ నాణ్యత మెరుగుపడతాయి. మండల వ్యవసాయాధికారి ప్రశాంత్ కుమార్ తెలిపారు

# వరప్రసాద్‌కు ఎమ్మార్పీఎస్ పరామర్శ



వేంసూరు, మే 27(తెలుగు గళం) న్యూస్ : రామన్నపాలెం గ్రామ సర్పంచ్ కృష్ణకుమారి భర్త వరప్రసాద్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడగా, మంగళవారం ఎంఆర్పీఎస్ మండల కమిటీ నాయకులు ఆయనను స్వగృహంలో పరామర్శించారు.

ఎంఆర్పీఎస్ మండల ఇంచార్జ్ కోటమర్తి బాలస్వామి ఆధ్వర్యంలో నాయకులు వరప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. ఈ సమయంలో సర్పంచ్ కుటుంబానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కిన్నెర రత్నకుమార్, జిల్లా సభ్యులు కనకపూడి రవి, విహెచ్‌పీఎస్ అధ్యక్షురాలు పర్స మనుష, సాధు రామకృష్ణ, మల్లేశ్వరావు, పరిమి గోపి, కావూరి సతీష్, కంచర్ల బాలరాజు, కొప్పుల దేవయ్య, పరిమి శివ, జొన్నలగడ్డ రామకృష్ణ, పరిమి వీరస్వామి, పరిమి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లింగపాలెంలో బాధిత కుటుంబాలకు సండ్ర పరామర్శ"



వేంసూరు,మే 27(తెలుగు గళం) : మండలంలోని లింగపాలెం గ్రామానికి చెందిన ఉడతనేని వెంకటేశ్వరరావు ఇటీవల వడదెబ్బకు గురై పెరాలిసిస్ స్ట్రోక్ రావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న వెంకటేశ్వరరావును సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఇటీవల వడదెబ్బకు గురైన లింగపాలెం సర్పంచ్ యర్రా రమేష్‌ను కూడా ఆయన పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

అలాగే గ్రామంలో ఇటీవల జరిగిన సింగరేణి బ్లాస్టింగ్ కారణంగా మాచినేని కృష్ణయ్య ఇంటి స్లాబు కూలిపోయిన ఘటనపై స్పందించారు. ఈ ప్రమాదంలో మాచినేని నరేంద్ర కుమార్ కాలికి గాయాలు కావడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. దెబ్బతిన్న ఇంటిని పరిశీలించిన ఆయన, సమస్యపై సింగరేణి జీఎంతో మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అన్నారంలో అక్రమ మట్టి దందా

- అనుమతులు బంధువులు, స్నేహితుల పేర్ల మీద
- మట్టి అమ్మకాలు వేరే రైతులకు
- పర్మీషన్ కొంతమేరకు...తవ్వకాలు ఇష్టానుసారం
- ఆఫీసర్ల పర్యవేక్షణ కరువు

అక్రమార్కునికి సహకరిస్తున్న వివిధ శాఖల అధికార యంత్రాంగం



తెలుగు గళం న్యూస్,పర్వతగిరి/మే 27

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారంలో అక్రమ మట్టి దందా రోజురోజుకు మూడు పువ్వులు..ఆరుకాయలుగా విరాజిల్లుతుంది. దర్గా చెరువులో నల్ల రేగడి మట్టిని స్థానిక వార్డు మెంబర్ తన బంధువులు, స్నేహితుల పేర్ల మీద సంబంధిత ఆఫీసర్లతో పర్మీషన్ తీసుకుని వేరే రైతులకు రేగడిమట్టి కాకుండా మొరాన్ని తీస్తూ అక్రమంగా అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనికి జిల్లా ఆఫీసర్లతో సహా స్థానిక ఆఫీసర్ల అండదండలు ఉండడంతో అక్రమార్కుడు రెచ్చిపోతున్నాడు. సంబంధిత ఐబీ ఆఫీసర్లు పర్యవేక్షణ చేయక పోవడంతో నల్లరేగడి మట్టి పర్మీషన్లు మొరం దందాకు తెరలేపుతున్నాయి.లొకేషన్‌లో ఏ ఒక్క ఆఫీసరు ఉండక పోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్మీషన్ ప్రకారం...110 సర్వే నెంబర్ దర్గా శిఖం భూమిలో మాత్రమే మట్టిని చెరువుకట్టకు దూరంగా తీయాలి......ఇందులో నల్లరేగడి మట్టిని అనుమతులు పొందిన రైతుల పొలాల్లో పోయాల్సి ఉంది. కాని ఇక్కడ ప్రైవేటు అవసరాలు, ఖాలీ ప్లాట్లలో, ఎఫ్‌టీఎల్ భూములలో , చుట్టుపక్కల గ్రామాల ఇటుక బట్టీలకు సైతం మట్టిని అక్రమార్కులు అమ్ముకుంటున్నారు. ఉదయం 6నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే తరలించాల్సి ఉండగా అర్థరాత్రి వరకు మట్టిని తరలిస్తున్నే ఉన్నారు. మట్టి తోలే క్రమంలో స్థానిక రెవెన్యూ, పోలీస్? వారికి సమాచారం ఇచ్చి నిర్వహించుకోవాలి. అనుమతులు ఇచ్చిన 1000 క్యూబిక్ మీటర్ల కంటే ఎక్కువ తీసుకోకుండా ...ఏ ఏ రోజు ఎంత పరిమాణం లో తీశారో ఇరిగేషన్ డిఈఈ నిర్థారించాల్సి ఉంది. అనుమతులు ఇచ్చిన రోజులలో 1000క్యూబిక్ మీటర్లు ముందుగానే పూర్తి చేస్తే మట్టి తరలింపును ఆఫీసర్లు ఆపివేయాల్సి ఉంటుంది. అంతేకాక పర్మీషన్లు ఉన్న ట్రాక్టర్లే కాకుండా... ఎక్కువ ట్రాక్టర్లను పెట్టి మట్టిని తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మట్టి దందా పై పిర్యాదు చేసిన వారి వివరాలు ఆఫీసర్లు వెంటనే అక్రమార్కులకు చేరవేయడంతో వారిని సైతం బెదిరింపులకు గురిచేస్తూ... మేము ఆఫీసర్లకు... విలేకరులకు.. మాముల్లు ఇస్తున్నామని మమ్మల్ని ఎవరూ ఏమి చేయరని బాహటంగానే వారితో వాగ్వాదానికి దిగుతున్నరాని విచారం వ్యక్తం చేస్తున్నారు.ఐబి ఆఫీసర్లు ఈనెల 26 నుంచి మట్టి తవ్వకాలకు పర్మీషన్ ఇస్తే ఈ అక్రమార్కులు ఈనెల 21 నుంచే ఇప్పటికీ వేల ట్రిప్పుల మట్టిని తరలించి అమ్ముకున్నారు. ఇప్పటికైనా మట్టి దందాను ఆపి అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కందుకూరు లో 31 న ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ

## వేలాదిగా తరలిరండి: తాళ్లూరి రామారావు

(రజక సంఘం మండల అధ్యక్షులు)



వేంసూరు,మే27(తెలుగు గళం) న్యూస్: ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో ఈ నెల 31 న ఉదయం 9;30 గంటలకు వీర తెలంగాణ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ చేయనున్నట్లు మండల రజక సంఘం అధ్యక్షులు తాళ్లూరి రామారావు మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో రజకులు, ప్రజాసంఘాల నేతలు,సామాజిక వాదులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని తాళ్లూరి పిలునిచ్చారు.

# చదువుకు విలువ ఇవ్వండి..

## కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ (ఐపీఎస్ ).




సత్తుపల్లి,ఆర్ సి,మే27 ( తెలుగుగళం) న్యూస్:

"చదువుకు విలువ ఇస్తే భవిష్యత్తు అందంగాఆవిష్కరించబడుతుంది. విద్య విజయానికి మార్గం.కష్టపడి చదివితేనే విజయం సాధ్యం" అని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్,(ఐపిఎస్) అన్నారు. తెలంగాణ పాలీసెట్ ఎంట్రెన్స్ --2026లో 120/120 మార్కులతో రాష్ట్ర ప్రథమ స్థానం సాధించి సత్తుపల్లి ఖ్యాతిని రాష్ట్రస్థాయికి చాటిన స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థి ఎం.డి.మహబూబ్ అర్ఫాజ్ అలీ ని బుధవారం వసుంధర ప్రశంసించారు. "పది తరాల పేదరికాన్ని ఒకే ఒక్క తరంలో పోగొట్టగల శక్తి చదువుకే ఉంది. చదువు మనిషిని సాధారణ స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చుతుంది.

విద్యతో పేదవాడు కూడా ధనవంతుడు కాగలడని అని పేర్కొన్నారు.

విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, సమయపాలన, క్రమశిక్షణతో చదివితే జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు.

అర్ఫాజ్ అలీ సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారాయణ, విద్యార్థి తండ్రి అఫ్జల్ పాల్గొన్నారు.

# పంట వ్యర్థాల కాల్చివేతతో నేల సారానికి ముప్పు

## రైతులకు అవగాహన కల్పించిన అధికారులు"



వేంసూరు,మే27(తెలుగు గళం) న్యూస్: పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నేల ఆరోగ్యం, పర్యావరణంపై తీవ్ర ప్రభావాలు పడతాయని మండల వ్యవసాయాధికారి పచ్చల రామ్మోహన్ రావు రైతులకు సూచించారు. ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని అమ్మపాలెం,వేంసూరు గ్రామాలలో గల రైతువేదిక సమావేశ మందిరంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఈ మేరకు రైతులకు వివరించారు.

సర్పంచ్ మహమ్మద్ ఫక్రుద్దీన్ మాట్లాడుతూ పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు వాయు కాలుష్యం పెరుగుతుందని తెలిపారు. పంట వ్యర్థాలను కాల్చిన రైతులపై ప్రభుత్వం జరిమానాలు కూడా విధించే అవకాశముందని హెచ్చరించారు.

ఏవో రామ్మోహన్ మాట్లాడుతూ వరి, గోధుమ, మొక్కజొన్న వంటి పంటల కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే గడ్డి, అవశేషాలను తగలబెట్టడం సాధారణంగా కనిపిస్తున్నప్పటికీ, ఇది నేల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని తెలిపారు. కాల్చివేత వల్ల నేలలోని సేంద్రియ కార్బన్ నశించి నేల సారవంతత తగ్గిపోతుందని చెప్పారు.



అలాగే ప్రయోజనకరమైన బ్యాక్టీరియా, శిలీంధ్రాలు, వానపాములు వంటి సూక్ష్మజీవులు అధిక ఉష్ణోగ్రతల కారణంగా నశిస్తాయని వివరించారు. నత్రజని, గంధకం వంటి ముఖ్య పోషకాలు వాతావరణంలో కలిసిపోవడంతో రైతులు రసాయన ఎరువులపై అధికంగా ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.

పంట అవశేషాల కాల్చివేత వల్ల నేల గట్టిపడటం, తేమ నిల్వ తగ్గిపోవడం, నీటి అవసరం పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి గ్రీన్ హౌస్ వాయువులు విడుదలై వాయు కాలుష్యానికి దారితీస్తాయని చెప్పారు.

పంట వ్యర్థాలను కాల్చకుండా మల్చింగ్, కంపోస్టింగ్, మట్టిలో కలపడం, హ్యాపీ సీడర్ వినియోగం, బయో డీకంపోజర్ స్ప్రేలు వంటి సుస్థిర పద్ధతులను రైతులు అనుసరించాలని సూచించారు. దీని ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడి, పంట ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు.



# ప్రజా సమస్యల కోసం పోరాడిన కలం మూగబోయింది

- వర్ధన్నపేట ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీరామ్ రమేష్ హఠాన్మరణం
- సంతాపం తెలియజేసిన టి.డబ్ల్యూ. జె. ఎఫ్. వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కరిమెళ్ళ దుర్గారావు

**తెలుగు గళం న్యూస్,వర్ధన్నపేట/ మే 27**

వరంగల్ జిల్లా:వర్ధన్నపేట ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ శ్రీరామ్ రమేష్ మృతి చెందడం బాధాకరమని టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కరిమిళ్ల దుర్గారావు అన్నారు. అవినీతి,స్వార్థం లేకుండా మంచి మనసుతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన పత్రిక రంగంలో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు.నీతి,న్యాయం కోసం నిలబడిన శ్రీరామ్ రమేష్ మరణంతో వర్ధన్నపేట ప్రజలు,అభిమానులు, పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తీవ్ర దుఃఖంలో ఉన్నారని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు దుర్గారావు పేర్కొన్నారు.

# ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు - ఎర్రబెల్లి దయాకర్ రావు



**బక్రీద్ త్యాగానికి ప్రతీక-మాజీ మంత్రి ఎర్రబెల్లి**

**కేసీఆర్ హయాంలో మైనారిటీలకు సముచిత గౌరవం-ఎంపీ రవిచంద్ర**

**అల్లాహ్ అనుగ్రహంతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలి- ఎర్రబెల్లి**

**తెలుగు గళం న్యూస్,పర్వతగిరి/మే 27**

వరంగల్ జిల్లా:బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్వతగిరి మండలంలో ఒక ప్రకటన విడుదల చేశారు.ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.బక్రీద్ త్యాగానికి,భక్తి విశ్వాసాలకు ప్రతీక అని పేర్కొన్నారు.మహ్మద్ ప్రవక్త బోధించిన మానవత్వం,ప్రేమ, శాంతి,సమానత్వం,క్షమాగుణాలు ఎప్పటికీ ఆచరణీయమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అన్ని ధర్మాలను సమదృష్టితో గౌరవించారని,మహమూద్ అలీకి ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు హోంశాఖ కేటాయించి గౌరవించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో మైనారిటీల సంక్షేమానికి షాదీ ముబారక్ కింద 1,00,116 సాయం, ప్రత్యేక గురుకులాలు, ఇమాం-మౌజన్లకు 5,000 గౌరవ వేతనం, చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కింద 20 లక్షల సాయం అందించారని వివరించారు. అనీస్-ఉల్-గుర్బా ఆధునీకరణకు నిధులు,రంజాన్‌లో అధికారిక ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారని గుర్తుచేశారు.గంగా-జమున తహజీబ్ సంస్కృతి వెల్లివిరిసేలా కేసీఆర్ పాలన సాగిందని, శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయని అన్నారు.పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ప్రశాంతంగా జరుపుకోవాలని,అల్లాహ్ అనుగ్రహంతో అందరి జీవితాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎర్రబెల్లి ఆకాంక్షించారు. తెలంగాణతో పాటు దేశ,విదేశాల్లో ఉన్న ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

# సైబర్ నేరాలపై 1930 సమాచారం ఇవ్వండి డి.ఎస్.పి ఫణీంద్ర



**సత్తుపల్లి,ఆర్ సి, మే27(తెలుగుగళం) న్యూస్:**

## సాయిస్ఫూర్తిలో సైబర్ నేరాలపై అవగాహన

సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ అటానమస్ కాలేజీ లో ఎన్సిసి విద్యార్థులకు సైబర్ క్రైమ్ డీఎస్పీ ఫణిందర్ అవగాహన బుధవారం కల్పించారు. దీనిలో భాగంగా ఐపిఎల్ టికెట్ బుకింగ్ ఫ్రాడ్,కొరియర్ స్కామ్,ఆన్లైన్ బుక్కింగ్ ఫ్రాడ్ ,డెలివేరి ఫ్రాడ్, ఇన్సూరెన్స్ ఆఫర్ ఫ్రాడ్ , లోన్ యాప్ అగ్రాస్మెంట్ బ్లాక్ మెయిల్ , డిజిటల్ అరెస్టు ,ఇన్వెస్టెమెంట్ ఫ్రాడ్ ,బ్యాంక్ కె వై సి అప్డేట్ ఫ్రాడ్, ఆన్లైన్ సేఫ్టీ టిప్స్ , ఏపీకే ఫైల్ ఫ్రాడ్, బెట్టింగ్ యాప్ ల గురుంచి తెలిపారు. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేసి నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో కేసు నమోదు చేయాలి అని తెలిపారు. వాట్సప్ టెలిగ్రామ్ యాప్ లలో అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదు అని, ఓటపి లు, బ్యాంక్ వివరాలు షేర్ చేయకూడదు అని తెలిపారు.ఈ కార్యక్రమములో , ఎన్సిసి 11(టి) బెటాలియన్ కల్నల్ సంజయ్ కుమార్ భద్ర, ఎల్ టి కల్నల్ విజయ్ కుమార్ , పంకజ్ ధోరన్ , కాలేజీ ప్రిన్సిపల్ శేష సాయి శ్రీ మరియు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ సిబ్బంది ఎస్. ఐ. విజయ్ కుమార్ మరియు హెడ్ కానిస్టేబుల్ ఎం. ప్రసాద్, కానిస్టేబుల్ కృష్ణ ప్రసాద్ మహిళా కానిస్టేబుల్ వి. విజయ లక్ష్మి మరియు 500 మంది ఎన్సిసి విద్యార్థులు హాజరు అయ్యారు.

# కొడుకులకు షాక్ ఇచ్చిన కూతురు.. తల్లికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు




**తెలుగు గళం న్యూస్ జఫర్ఘడ్ మే27**

ఉప్పుగల్లు గ్రామంలో సంచలన ఘటన ఆలస్యంగా వెలుగులోకి జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం ఉప్పుగల్లు గ్రామంలో జరిగిన ఓ హృదయ విదారక ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వర్ధన్నపేట మండలం నందనం గ్రామానికి చెందిన గడ్డం బతుకమ్మ భర్త పేరు నరసయ్య వృద్ధాప్యంలో అనారోగ్యంతో బాధపడుతుండగా, కన్న కొడుకులే ఆమెను పట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం పెద్ద కొడుకు లేట్ గడ్డం సత్యం కాగా, కోడలు మనోహర. చిన్న కొడుకు గడ్డం శ్రీనివాస్, కోడలు అనిత హైదరాబాద్‌లో కుటుంబంతో జీవనం సాగిస్తున్నారు. అయితే తల్లిని చూసుకునేందుకు మాత్రం ఎవరూ ముందుకు రాలేదని సమాచారం.దీంతో ఉప్పుగల్లు గ్రామానికి చెందిన కూతురు నాయిని అరుణ, అల్లుడు యాదగిరి వృద్ధ తల్లిని తమ వద్దకు తీసుకెళ్లి చివరి వరకు సేవలు చేశారు.ఇటీవల గడ్డం బతుకమ్మ మృతి చెందగా, అంత్యక్రియలను స్వగ్రామం నందనంలో నిర్వహించేందుకు చిన్న కొడుకు రావడంతో అసలు వివాదం మొదలైంది. "బతికుండగా చూసుకోని వారు..ఇప్పుడు శవం కోసం ఎందుకు వచ్చారు" అంటూ కూతురు నాయిని అరుణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ శవాన్ని ఇవ్వడానికి నిరాకరించింది.దీంతో గ్రామస్తుల సమక్షంలో నాయిని అరుణే తల్లికి తలకొరివి పెట్టి, అల్లుడు యాదగిరితో కలిసి ఉప్పుగల్లు గ్రామంలోనే దహన సంస్కార



కార్యక్రమాలను నిర్వహించింది. ఈ ఘటన చూసిన గ్రామస్తులు కన్నీళ్లు పెట్టుకుంటూ "కూతురే నిజమైన కొడుకు అయింది" అంటూ అరుణ సేవాభావాన్ని కొనియాడారు.



# 300 మంది అనుమానిత ఉగ్రవాదులను హతమార్చాం: నైజీరియా మిలిటరీ



**ఇంటర్నెట్ డెస్క్ ,27 మే (తెలుగు గళం ):** నైజీరియాలో దళాలు ఉగ్రవాదులను ఊచకోత కోశాయి. మే నెలలో ఇప్పటి వరకు 317 మంది అనుమానిత ఉగ్రవాదులను హతమార్చినట్లు నైజీరియా మిలిటరీ పేర్కొన్నది. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో సుమారు 314 మందిని అరెస్టు చేసినట్లు కూడా మిలిటరీ వెల్లడించింది. నెలవారీ మీడియా సమావేశంలో మిలిటరీ ప్రతినిధి మైఖేల్ ఓంజా మాట్లాడుతూ.. తమ ఆపరేషన్ ద్వారా అపహరణకు గురైన సుమాఉ 221 మంది బాధితులను రక్షించినట్లు చెప్పారు. మరో 18 మంది అనుమానిత ఉగ్రవాదులు సరెండర్ అయినట్లు పేర్కొన్నారు. త్రివిధ దళాలకు చెందిన బృందాలు ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు ఓంజా తెలిపారు. ఉగ్రవాదుల నుంచి 93 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అక్రమంగా నిర్వహిస్తున్న మూడు ఆయిల్ రిఫైనరీ కేంద్రాలను ధ్వంసం చేసినట్లు చెప్పారు. వేల వేల లీటర్ల పెట్రోల్ ఉత్పత్తులను సీజ్ చేశారు. పశ్చిమ ఆఫ్రికా దేశమైన నైజీరియాలో ఉగ్రవాదం, దొంగతనాలు విపరీతంగా పెరిగిపోయినట్లు అధికారులు చెప్పారు.

# పాక్ మధ్యవర్తిత్వమే అతి పెద్ద సమస్య.. ట్రంప్ పిలుపుపై వెంటనే స్పందించాలి : అమెరికా సెనెటర్



**ఇంటర్నెట్ డెస్క్ ,27 మే (తెలుగు గళం ):** అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చల్లో మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్ పాత్రపై అగ్రరాజ్య సెనెటర్ లిండ్సే గ్రాహం అనుమానం వ్యక్తం చేశారు. పాక్ మధ్యవర్తిత్వమే అసలు సమస్య అని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా ఇజ్రాయెల్‌తో శత్రుత్వం నేపథ్యంలో పాకిస్థాన్ నిష్పాక్షిక మధ్యవర్తిగా వ్యవహరించలేదని గ్రాహం అభిప్రాయపడ్డారు

ఇరాన్‌తో శాంతి చర్చల్లో పాల్గొంటున్న దేశాలు అబ్రహం ఒప్పందాలపై సంతకాలు చేయాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన పిలుపుపై పాకిస్థాన్ ఆసక్తి కనబరచలేదు. అబ్రహం ఒప్పందాల్లో చేరేది లేదని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో పాక్‌పై గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇజ్రాయెల్‌ను వ్యతిరేకించే దేశం మధ్యవర్తిగా వ్యవహరించడం మరింత సమస్యాత్మకం' అని ఆయన వ్యాఖ్యానించారు .

'ఇజ్రాయెల్‌పై పాకిస్థాన్ సుదీర్ఘ కాలంగా ద్వేషంతో రగిలిపోతోంది . ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా గతంలో పాక్ ఉన్నత స్థాయి అధికారులు చేసిన వ్యాఖ్యలు ఆందోళనకరంగా ఉన్నాయి. అబ్రహం ఒప్పందాలపై సంతకాలు చేయాలని ట్రంప్ ఇచ్చిన పిలుపునకు పాక్ వెంటనే సమాధానం ఇవ్వాలి. పాక్ ఎయిర్‌బేస్‌లో ఇరాన్ సైనిక విమానాలు పార్క్ చేసి ఉన్నట్టు ఇటీవల వచ్చిన వార్తలు అవాస్తవాలని కొట్టిపారెయ్యలేం' అని గ్రాహం పేర్కొన్నారు.

# రికార్డులు కొత్త కాదు... పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర: హోంమంత్రి అనిత



**అమరావతి ,27 మే (తెలుగు గళం ):** రికార్డులు తెలుగుదేశం పార్టీ కి కొత్త కాదని, ఆ పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర అని, ఒక సంచలనమని హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఇప్పుడు హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్న మహానాడు--2026 ద్వారా గ్రామ గ్రామానికీ, ప్రతి కార్యకర్త హృదయానికీ మహానాడు చేరుతోందని ఆమె పేర్కొన్నారు. మంగళగారి పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు -2026లో ఆమె పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వంగలపూడి అనిత మాట్లాడుతూ మహానేత ఎన్టీఆర్ గారికి పూలమాలలు అర్పించి నివాళులర్పించామని చెప్పారు. 'స్త్రీశక్తి' థీమ్‌తో జరగనున్న ఈ మహానాడు మహిళల ఆత్మగౌరవం, సాధికారత, భద్రత కోసం తెలుగుదేశం పార్టీ తీసుకుంటున్న సంకల్పానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. 'స్త్రీ శక్తి'నే సమాజ ప్రగతికి మూలం అన్న విశ్వాసంతో మహానాడు--2026 మహిళా శక్తికి మరింత ప్రేరణగా నిలవాలని అనిత ఆకాంక్షించారు. మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా నిలిచిందని మహిళలకు సమాన హక్కులు, రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే సంకల్పంతో మహిళా రిజర్వేషన్ బిల్లుకు టిడిపి బలమైన మద్దతు తెలిపిందని హోంమంత్రి అనిత హర్షం వ్యక్తం చేశారు. "జై జగన్ అని అనమంటే జై చంద్రబాబు .. జై తెలుగుదేశం అన్నాడని, టీడీపీ బీసీ కార్యకర్త తోట చంద్రయ్యను నడిరోడ్డుపై గొంతుకోసి చంపారు గొడ్డలి పార్టీ రౌడీలు. చంద్రయ్య కుటుంబానికి జగన్ అన్యాయం చేస్తే చంద్రబాబు ప్రభుత్వం న్యాయం చేసింది. సరిగ్గా మహానాడు పండుగ వేళ చంద్రయ్య కొడుకు వీరాంజనేయులు ప్రభుత్వ ఉద్యోగి అయ్యాడు." అని హోంమంత్రి అనిత తెలిపారు.

# హైదరాబాద్, కరీంనగర్‌లో ఈడీ సోదాలు

**హైదరాబాద్,27 మే (తెలుగు గళం ):** తెలంగాణలో పలు చోట్ల ఈడీ సోదాలు చేపట్టింది. హైదరాబాద్, కరీంనగర్‌లో ఇసుక, గ్రానైట్ వ్యాపారుల ఇళ్లు, కార్యాలయాల్లో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. నాలుగు కంపెనీలకు సంబంధించి 8 చోట్ల ఈ సోదాలు జరుగుతున్నాయి. కీలక పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు.



# సెన్సెస్ 2027 నిబంధనలకు విరుద్ధంగా గృహాల కేటాయింపు

## 'తపస్' రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ



తెలుగు గళం, రాజేంద్రనగర్: సెన్సెస్ 2027 నిబంధనలకు విరుద్ధంగా జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ సెన్సెస్ అధికారులు గృహాలను కేటాయించడంపై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం ఒక ఎన్యూమరేటర్‌కు 150 నుండి 180 సెన్సెస్ హౌసెస్ మాత్రమే కేటాయించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఒక్కొక్కరికి 400 నుండి ఏకంగా 800 వరకు గృహాలను కేటాయించారని ఆయన మండిపడ్డారు. ఈ అదనపు భారం వల్ల ఎన్యూమరేటర్లు తీవ్రమైన పని వత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా, మహిళా ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన 780 గృహాల సంఖ్యను తగ్గించాలని కోరగా, ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించాల్సింది పోయి, "ఇచ్చినవన్నీ చేయాల్సిందే" అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని బాలకృష్ణ ఆరోపించారు. అంతేకాకుండా, సెన్సెస్ గ్రూపులలో తప్పుడు సమాచారంతో ఎన్యూమరేటర్ల పేర్లను ప్రస్తావిస్తూ, వాయిస్ మెసేజ్‌లు పెడుతూ వారిని మానసిక వేదనకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులను ఈ రకంగా ఇబ్బందులకు గురిచేయడం ఎంతమాత్రం సరైనది కాదన్నారు. పరిమితికి మించి ఎక్కువ గృహాలను కేటాయించడం వల్ల తీవ్ర వత్తిడిలో తప్పులు దొర్లే అవకాశం ఉందని, తద్వారా సెన్సెస్ సమాచారమే తప్పయ్యే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. కాబట్టి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సెన్సెస్ 2027 నిబంధనల ప్రకారమే గణన గృహాలు వచ్చేలా చూడాలని, ఎన్యూమరేటర్లకు మద్దతుగా నిలుస్తూ వారి విధులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నూతన ఆర్యవైశ్య మండల అధ్యక్షునికి సన్మానం



తెలుగు గళం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా: కామారెడ్డి జిల్లా పిట్లం మండల ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మంచి విజయ్ గుప్తను పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు విజయ్ గుప్తకు అభినందనలు తెలియజేసి, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకుడు అడ్వకేట్ రాంరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ శపథం రెడ్డి, ఉప సర్పంచ్ మిర్జా అవేజ్ బేగ్, ఏఎంసీ డైరెక్టర్ గంగా ప్రవీణ్ గుప్త, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్రోజ్, జీపీ సభ్యులు గాండ్ల లింగం, బాలరాజు, ప్రవీణ్, అజ్మల్, జియా, జంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ జెండా పండుగపై జుక్కల్ నియోజకవర్గంలో సమీక్ష సమావేశం



తెలుగు గళం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా: కామారెడ్డి జిల్లాలో పార్టీ జెండా పండుగ నిర్వహణపై జుక్కల్ నియోజకవర్గ స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, గ్రామ స్థాయి ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కొల్ల శ్రీనివాస్, కామారెడ్డి ఇంచార్జి సురేష్ గౌడ్, జుక్కల్ ఇంచార్జి రాశేఖర్, యువజన అధ్యక్షుడు అదిల్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు జైల్ సింగ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీకాంత్, సంజీవ్, రమేష్ రాథోడ్, మనోహర్, రాజు, అభ్రార్ తదితరులు పాల్గొన్నారు.


## పోలీసు కస్టడీకి బండి భగీరథ్..

# అరణ్య ఫాంహౌస్‌లో సీన్ రీకన్‌స్ట్రక్షన్




తెలుగు గళం, హైదరాబాద్: పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఈ నెల 16న అరెస్టయిన భగీరథ్ ప్రస్తుతం చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. మల్కాజిగిరి కోర్టు మూడు రోజుల కస్టడీకి అనుమతించిన నేపథ్యంలో పేట్‌బషీరాబాద్ పోలీసులు ఆయన్ను కస్టడీకి తీసుకున్నారు. చర్లపల్లి జైలు నుంచి నేరుగా ఆయన్ను మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత మొయినాబాద్‌లోని అరణ్య ఫాంహౌస్‌కి భగీరథ్‌ను తీసుకెళ్లారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం అక్కడికి తీసుకెళ్లి విచారించారు.

# బెంగళూరుకు తప్పిన ఎబోలా భయం!




ఇంటర్నెట్ డెస్క్ ,27 మే (తెలుగు గళం ): కర్ణాటకలోని బెంగళూరు నగరాన్ని వణికించిన ఎబోలా భయం తొలగిపోయింది. ఇటీవల ఉగాండా నుండి వచ్చిన ఒక 28 ఏళ్ల మహిళకు ఎబోలా సోకిందన్న అనుమానంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. అయితే, పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ నిర్వహించిన రక్త పరీక్షల్లో ఆమెకు ఎబోలా లేదని స్పష్టమైంది. దేశంలో ఎబోలా కేసు ఏదీ నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

**సందేహాల నుంచి ఉపశమనం వైపు..**

ఉగాండా నుంచి అహ్మదాబాద్ మీదుగా బెంగళూరుకు చేరుకున్న సదరు మహిళకు ఒంటి నొప్పులు వంటి లక్షణాలు కనిపించడంతో, అధికారులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి రిస్క్ తీసుకోకూడదనే ఉద్దేశంతో ఆమెను వెంటనే బెంగళూరులోని ఎపిడెమిక్ డిసీజెస్ ఆసుపత్రికి తరలించి ఐసోలేషన్‌లో ఉంచారు. రక్త నమూనాలను పుణెకు పంపగా, ఫలితాలు నెగటివ్‌గా రావడంతో ఆందోళన వీడింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు.

**ప్రభుత్వ అప్రమత్తత, ప్రజలకు విజ్ఞప్తి**

ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో, భారత్‌లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిశితంగా పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎబోలాపై ఎటువంటి వదంతులను నమ్మవద్దని, కేవలం అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని ప్రభుత్వం ప్రజలను కోరింది. అనవసర భయాందోళనలకు లోనుకావద్దని హెచ్చరించింది.

**ప్రయాణాలపై ఆంక్షలు**

ప్రపంచవ్యాప్తంగా ఎబోలాను 'గ్లోబల్ పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ'గా డబ్ల్యూహెచ్ఓ ప్రకటించడంతో, భారత ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంది. ప్రజా ప్రయోజనం దృష్ట్యా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలకు అత్యవసరమైతే తప్ప ప్రయాణించవద్దని కేంద్రం ఇప్పటికే ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. అంతర్జాతీయ ప్రయాణికులపై నిఘా పటిష్టం చేయడంతో పాటు, ఆస్పత్రుల్లో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులను సిద్ధం చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది.

# కచ్ సముద్రంలో భారీ డ్రగ్స్ వేట: రూ. 1,150 కోట్ల కొకైన్ సీజ్



ఇంటర్నెట్ డెస్క్ ,27 మే (తెలుగు గళం ): గుజరాత్ సమీపంలో భారత కోస్ట్ గార్డ్ , యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో భారీ ఎత్తున డ్రగ్స్ పట్టుబడింది. విశ్వసనీయ సమాచారం మేరకు అంతర్జాతీయ సముద్ర సరిహద్దు రేఖ సమీపంలో జరిపిన తనిఖీల్లో సుమారు 115 కిలోల బరువున్న ఈ కొకైన్ ప్యాకెట్లను భద్రతా సంస్థలు స్వాధీనం చేసుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ. 1,150 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ప్రాథమిక దర్యాప్తు ప్రకారం.. ఈ భారీ డ్రగ్స్ కన్సైన్‌మెంట్‌ను దక్షిణ అమెరికా దేశాల నుండి పాకిస్తాన్ మీదుగా సముద్ర మార్గం ద్వారా భారత దేశంలోకి అక్రమంగా తరలిస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ ఆపరేషన్ సమయంలో డ్రగ్స్ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ఒక నిందితుడిని భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. ప్రస్తుతం గుజరాత్ ఏటీఎస్, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలు పట్టుబడిన నిందితుడిని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నాయి. అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియాతో ఈ సిండికేట్‌కు ఉన్న సంబంధాలు, దేశీయంగా ఈ డ్రగ్స్ ఎవరికి చేరవేయాల్సి ఉంది అనే కోణంలో నెట్‌వర్క్ మూలాల కోసం కచ్ తీర ప్రాంతాల్లో గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

# బిలియనీర్ లిన్ హత్య కేసులో నిందితుడిని ఉరితీసిన చైనా



ఇంటర్నెట్ డెస్క్ ,27 మే (తెలుగు గళం ): గేమింగ్ టైకూన్, బిలియనీర్ లిన్ క్వి హత్య కేసులో.. మాజీ సీఈవో జూ యావోకు చైనా అధికారులు మరణశిక్ష అమలు చేశారు. లిన్‌కు విషం ఇచ్చి చంపినట్లు జూ యావోపై ఆరోపణలు ఉన్నాయి. 3 బాడీ ప్రాబ్లం అనే సైన్స్ ఫిక్షన్ సిరీస్ విషయంలో ఇద్దరి మధ్య విబేధాలు తలెత్తాయి. అయితే ఆ సమయంలో యోజూ గేమ్స్ వ్యవస్థాపకుడు లిన్‌కు విషం ఇచ్చి.. యావో హత్యకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. యావోను మే 21వ తేదీన ఉరి తీసినట్లు చైనా అధికారుల ద్వారా తెలిసింది.

లిన్ హత్య కేసు చైనావ్యాప్తంగా పెను సంచలనం రేపింది. యోజూ గేమ్స్ సంస్థను స్థాపించిన లిన్.. ఆ తర్వాత గేమింగ్ పరిశ్రమలో దిగ్గజ వ్యక్తిగా మారారు. 2018లో ఓ ప్రాజెక్టు కోసం యావోను నియమించుకున్నారు. త్రీ బాడీ యూనివర్స్ అనే ప్రోగ్రామ్ కోసం యావోకు బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత నెట్‌ఫ్లిక్స్‌తో డీల్ కుదరడంలో యావో కీలక పాత్ర పోషించారు. కానీ లిన్, యావో మధ్య 2020లో సంబంధాలు బలహీనపడ్డాయి. దీంతో యావోను పక్కనపెట్టేశారు.

ఆ అవమానం భరించలేకపోయిన యావో.. లిన్ హత్యకు ప్లాన్ చేశారు. హెల్త్ సప్లిమెంట్లు అని చెప్పి లిన్‌కు న్యూరోటాక్సిన్, మెర్క్యూరీ కలిసిన విషపదార్థాన్ని ఇచ్చాడు. 2020 డిసెంబర్‌లో లిన్ ఆస్పత్రిలో చేరారు. 9 రోజుల చికిత్స తర్వాత 39 ఏళ్ల వయసులో ఆయన ప్రాణాలు కోల్పోయారు.

# సింగపూర్ కోర్టు సంచలన తీర్పు..




- **బైజూస్ రవీంద్రన్‌కు 6 నెలల జైలు శిక్ష**

ఇంటర్నెట్ డెస్క్ ,27 మే (తెలుగు గళం ): ఆర్థిక లావాదేవీలు, చట్టపరమైన వివాదంలో సింగపూర్ కోర్టు బైజూస్ రవీంద్రన్ కు బిగ్ షాక్ ఇచ్చింది. కోర్టు ఆదేశాలను పదే పదే ధిక్కరించినందుకు గాను ఆయనకు సింగపూర్ న్యాయస్థానం ఆరు నెలల జైలు శిక్ష విధించినట్లు అంతర్జాతీయ మీడియా సంస్థలు వెల్లడించాయి. తన ఆస్తుల వెల్లడికి సంబంధించి 2024 ఏప్రిల్ నుంచి కోర్టు జారీ చేసిన పలు ఉత్తర్వులను రవీంద్రన్ ఉల్లంఘించారని న్యాయస్థానం పేర్కొంది. ఈ మేరకు ఆయన తక్షణమే అధికారులకు లొంగిపోవాలని ఆదేశించింది. అలాగే, బైజూస్ అనుబంధ సంస్థల్లో షేర్లు కలిగి ఉన్న 'బీఆర్ ఇన్వెస్ట్‌కో పీటీఈ' సంస్థపై తనకు ఉన్న చట్టపరమైన యాజమాన్య హక్కులను రుజువు చేసే పత్రాలను సమర్పించాలని, దాంతో పాటు జరిమానా/కోర్టు ఖర్చుల నిమిత్తం 90,000 సింగపూర్ డాలర్లు చెల్లించాలని కోర్టు స్పష్టం చేసింది. ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ కి చెందిన ఒక అనుబంధ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా సింగపూర్ కోర్టు ఈ సంచలన తీర్పునిచ్చింది.

**కోర్టు తీర్పుపై రవీంద్రన్ స్పందన**

ఈ తీర్పుపై బైజూ రవీంద్రన్ స్పందిస్తూ.. కోర్టు పరిణామాలను కొందరు కావాలనే తప్పుడు మార్గంలో ప్రచారం చేస్తూ తన ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఇన్వెస్టర్లతో ఒక సమగ్రమైన ఒప్పందానికి వచ్చే తరుణంలో ఇలాంటి వార్తలు రావడం దురదృష్టకరమన్నారు. గత కొద్ది నెలలుగా తాము పరస్పర అంగీకారంతో సమస్యలను పరిష్కరించుకునే పనిలో ఉన్నందునే కోర్టు విచారణలకు దూరంగా ఉండాల్సి వచ్చిందని, ఈ సెటిల్‌మెంట్ చర్చల్లో తాము ఎలాంటి తప్పు చేయలేదని ఇన్వెస్టర్లు కూడా ప్రాథమికంగా అంగీకరించారని రవీంద్రన్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. తాము ఇన్వెస్టర్లతో సెటిల్‌మెంట్ చేసుకుంటున్న కీలక దశలో ఒత్తిడి పెంచడానికే ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ ఈ కేసును ముందుకు నెడుతోందని బైజూస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి.

# ఎన్టీఆర్ చావుకు కారణమైనోడు సీఎం.. ఎన్నో పెళ్లిళ్లు చేసుకున్నోడు డిప్యూటీ సీఎం: పాశం యాదగిరి




ఇంటర్నెట్ డెస్క్ ,27 మే (తెలుగు గళం ):ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ రావు ఏపీ ప్రభుత్వంపై చేసిన విమర్శల నేపథ్యంలో ఆయనను అరెస్ట్ చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను తెలంగాణ సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి తీవ్రంగా ఖండించారు. నాగేశ్వర్ రావు గారు చేసిన విమర్శల్లో అంత తప్పు ఏముందని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదా అని ఆయన పాలకులను ప్రశ్నించారు. కేవలం విమర్శలు చేసినందుకే ఒక మేధావిని అరెస్ట్ చేయడానికి ప్రయత్నించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లపై ఘాటైన విమర్శలు గుప్పించాడు.

ఒకప్పుడు విప్లవ వీరుడు చేగువేరా బొమ్మలను, ఆయన సిద్ధాంతాలను గుండెలకు హత్తుకుని తిరిగిన పవన్ కళ్యాణ్, ఈరోజు స్వార్థ రాజకీయాల కోసం చంద్రబాబు నాయుడు బొమ్మలను పట్టుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. మేధావి, విద్యావేత్త అయిన ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ రావు గారితో పోలిస్తే పవన్ కళ్యాణ్ ఒక 'లిల్లీపుట్' లాంటివాడని వ్యాఖ్యానించారు. ఎన్నో పెళ్లిళ్లు చేసుకున్న పవన్ కళ్యాణ్ ఇతరులకు సంస్కారం గురించి హితబోధలు చేయడం ఏమిటని ఆయన నిలదీశారు. అసలు అటువంటి వ్యక్తిని తీసుకువెళ్లి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిని చేయడమే ఒక పెద్ద తప్పిదమని ఆయన అభిప్రాయపడ్డారు.

మరోవైపు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ వ్యూహాలపై, గత చరిత్రపై పాశం యాదగిరి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ పచ్చగా, లాభసాటిగా ఉంటే అక్కడకి వెళ్లి మేసే పశువు తరహాలో, కేవలం అధికారం కోసం రోజుకొక రాజకీయ పార్టీని, రంగులను మార్చే నాయకులు కూడా ఈరోజు నీతులు చెప్తుండటం విడ్డూరంగా ఉందన్నారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, మహానటుడు ఎన్టీ రామారావు గారి మరణానికి కారకుడైన వ్యక్తి, ఈరోజు మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కూర్చోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే తెలంగాణ రాష్ట్రంలో మీడియా అక్రిడిటేషన్ల మరియు ఛానళ్ల యాజమాన్యాలపై ఆయన సంచలన నిజాలను వెల్లడించారు. స్వరాష్ట్రమైన తెలంగాణలో స్థానిక జర్నలిస్టులకు కాకుండా, ప్రస్తుతం మొత్తం ఆంధ్రా ప్రాంతానికి చెందిన జర్నలిస్టులకే అక్రిడిటేషన్ల కార్డులు ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణలో వి6 , టి న్యూస్ మినహాయిస్తే, మిగిలిన ప్రధాన వార్తా ఛానళ్లన్నీ ఆంధ్రా యాజమాన్యాల చేతుల్లోనే ఉన్నాయని, మీడియా రంగంలో ఇప్పటికీ వారి ఆధిపత్యమే నడుస్తోందని సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి స్పష్టం చేశారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధికి శాఖల మధ్య సమన్వయం కీలకం

**: జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రాజెక్ట్ అధికారి రాహుల్**

**గిరిజన ప్రాంతాల అభివృద్ధి అధికారుల బాధ్యత : భద్రాచలం, పినపాక ఎమ్మెల్యే తెల్లం, పాయం**

**గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి**




తెలుగు గళం న్యూస్ భద్రాచలం మే27

జిల్లాలో ఉన్న భద్రాచలం, పినపాక నియోజకవర్గాలలో నెలకొన్న అటవీ, రెవెన్యూ భూ సమస్యలు, అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ అటవీ అనుమతులపై జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన భద్రాచలం ఐ టీ డి ఏ నందు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పినపాక నియోజకవర్గాలలో వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు అవసరమైన అటవీ అనుమతులు, భూసేకరణ, డీఎల్సీ అనుమతులు, పోడు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. అటవీ, రెవెన్యూ భూ సమస్యల పరిష్కారానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన అటవీ అనుమతులు, భూసేకరణ, డీఎల్సీ అనుమతులు వంటి అంశాలు ఎక్కువకాలం పెండింగ్‌లో ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి శాఖ అధికారి తమ పరిధిలోని సమస్యలను ప్రతినెల సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో రహదారులు, విద్యుత్, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాల పనులు ఆలస్యం కాకుండా చూడాలని సూచించారు. వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, మండల సమాఖ్య భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు, డీఎల్సీ అనుమతులకు సంబంధించిన పెండింగ్ కేసులను ప్రత్యేకంగా పరిశీలించి అర్హులైన గిరిజనులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోడు పట్టాలు పొందిన రైతులకు బోర్‌వెల్ అనుమతులు కూడా ఇవ్వాలని కోరుతూ, గిరిజనుల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో 58 శాతం అటవీ ప్రాంతం ఉన్నందున, ప్రతి అభివృద్ధి పనిలో అటవీ శాఖ అనుమతులు తప్పనిసరి అయినవి అని, సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. అటవీ భూములను పరిరక్షిస్తూ గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఇలాంటి సమన్వయ సమావేశాలు ప్రతి నెల నిర్వహించడం ద్వారా సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. అటవీ శాఖ ద్వారా ఇవ్వవలసిన అనుమతులు చట్ట ప్రకారం త్వరితగతిన లభించేలా అటవీ సంపద వన్య ప్రాణుల సంరక్షణ చేస్తూ పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు. పోడు రైతులకు బోర్‌వెల్, విద్యుత్ అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కోరిన ఆయన, ఇప్పటివరకు 1076 దరఖాస్తులను అటవీ శాఖకు పంపగా 254 మందికి అనుమతులు లభించాయని తెలిపారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, జిల్లాలో 31 అభివృద్ధి పనులకు సంబంధించి విద్యుత్ శాఖ ఫామ్–ఏ సమర్పించిన వెంటనే అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని సూచించారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్ఓ పద్మావతి ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, అటవీ, ఐటీడీఏ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# భద్రాచలం నూతన డీఎస్పీ అరుణ్ కుమార్‌కు ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సత్కారం

తెలుగు గళం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం మే27




భద్రాచలం సబ్ డివిజన్ నూతన డీఎస్పీ అరుణ్ కుమార్‌ను ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. డీఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు ఆయనకు శాలువా కప్పి, భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజలకు వాస్తవ సమాచారాన్ని వేగంగా చేరవేయడంలో మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసులు, మీడియా పరస్పర సహకారంతో సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కుప్పాల నాగరాజు, అధ్యక్షులు పోకల శ్రీనివాస్, సెక్రటరీ బాల కిరణ్‌తో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# వరద ముప్పు ముంచెత్తక ముందే భద్రాచలం కరకట్టకు మరమ్మతులు చేపట్టాలి

**: సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ పార్టీ డిమాండ్**



భద్రాచలం, మే 27 తెలుగు గళం న్యూస్

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని భద్రాచలం ప్రజలను వరద ముప్పు నుండి కాపాడేందుకు గోదావరి కరకట్ట మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డిమాండ్ చేసింది. బుధవారం పార్టీ నాయకుల బృందం కరకట్టను స్వయంగా సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించిన అనంతరం ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు పలు విజ్ఞప్తులు చేసింది. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు కెచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ.. జూన్ నెల నుండి రాష్ట్రంలో వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం ముందస్తుగానే స్పందించి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. వరదలు ముంచెత్తినప్పుడు అప్పటికప్పుడు హడావుడి చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది క్రితమే కరకట్టపై ఉన్న రక్షణ గోడ కూలిపోయినప్పటికీ, ఇప్పటివరకు అధికారులు దాని పునర్నిర్మాణాన్ని పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న కరకట్ట లీకేజీలు, పగుళ్లు, స్లూయిజుల మరమ్మతు పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడాలని రంగారెడ్డి డిమాండ్ చేశారు. కరకట్ట నిర్వహణ (మెయింటెనెన్స్) కోసం ఏటా కేటాయించే నిధులను సక్రమంగా ఖర్చు చేసి నాణ్యతను కాపాడాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు మంజూరు చేయించాలని, లేనిపక్షంలో ప్రజలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు దాసరి సాయి అన్న, మునిగేలా శివ ప్రశాంత్, బొర్రా శివగణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా : పాలకుర్తిలో ఘోరం..



- **కత్తులతో నడిరోడ్డుపై దాడి!**
- **కడుపులో దిగిన కత్తితోనే ఆసుపత్రికి పరిగెత్తిన బాధితుడు.. తీవ్ర కలకలం**

పాలకుర్తి, మే 27 (తెలుగు గళం న్యూస్) :

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో బుధవారం ఘోర విపత్తు చోటుచేసుకుంది. పాలకుర్తి బస్టాండ్ సమీపంలో నడిరోడ్డుపై ఒక వ్యక్తిపై దుండగులు కత్తులతో విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారు. ఈ దాడి స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.? వివరాల్లోకి వెళ్తే..మండల పరిధిలోని శాతాపురం గ్రామానికి చెందిన తీగల ధర్మారావు అనే వ్యక్తిపై గుర్తుతెలియని దుండగులు ఒక్కసారిగా కత్తులతో దాడి చేశారు. ఈ దారుణమైన దాడిలో ధర్మారావు కడుపులో, వీపుపై, అలాగే చేతిపై తీవ్రమైన కత్తిపోట్లు పడ్డాయి. దుండగులు ఎంత దారుణంగా దాడి చేశారంటే.. ఒక కత్తి ధర్మారావు కడుపులోనే దిగబడిపోయింది.

### ఒళ్లు గగుర్పొడిచే దృశ్యం

దాడి అనంతరం రక్తపు మడుగులో ఉన్న బాధితుడు ధర్మారావు, కడుపులో దిగిన కత్తిని అలాగే చేత్తో పట్టుకుని ప్రాణభయంతో ఆసుపత్రికి పరుగు తీశాడు. ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రస్తుతం బాధితునికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు.

### రంగంలోకి దిగిన పోలీసులు

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పగలా, లేక పాత కక్షల కారణంగా ఈ దాడి జరిగిందా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. దాడికి పాల్పడి పరారైన దుండగుల కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. నడిరోడ్డుపై బస్టాండ్ లాంటి రద్దీ ప్రాంతంలో ఈ దారుణం జరగడంతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

# శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన

**మహబూబ్‌నగర్ నాట్య బృందం ఆహూతులను అలరించింది**



మాదాపూర్: (తెలుగు గళం): మాదాపూర్‌లోని శిల్పారామంలో బుధవారం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహూతులను ఎంతగానో అలరించింది. మహబూబ్‌నగర్ నుంచి విచ్చేసిన నాట్య గురువు శాంతి గారి శిష్య బృందం ఈ ప్రదర్శన ఇచ్చింది. కళాకారులు గణేశా కౌతం, సూర్యాష్టకం, తాండవమాడెను శివుడు, అన్నయ్య సంకీర్తనలు, గణేశా పంచరత్న, తారంగం, గోవిందా నామాలు, జయ జయ దుర్గే, దేవా దేవాంభజే, మంగళం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. భవిష్య, మహాసేన, నిత్య, వైష్ణవి, లక్ష్య, లాస్యశ్రీ, తన్విక, శ్రీమాన్య, లలిత, మహతి, యశ్వి తదితరులు తమ అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. శాస్త్రీయ నృత్యంలోని హావభావాలు, పాదభేదాలు, తారంగం విన్యాసాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. కార్యక్రమానికి స్థానికులతో పాటు పర్యాటకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కామారెడ్డి బస్టాండ్‌లో పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం

తెలుగు గళం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా:




కామారెడ్డి బస్టాండ్ ఆవరణలో మంగళవారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారి ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా దొంగతనాల నివారణ, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాలపై అప్రమత్తత, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురికాకుండా ఓటీపీ వివరాలు ఎవరికీ చెప్పవద్దని, మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్--100కు ఫోన్ చేయాలని తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్ సేవలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే 872686094 నంబర్‌ను సంప్రదించాలని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. వేసవి సెలవుల సందర్భంగా చిన్నారులు ఈతకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మానవ అక్రమ రవాణాపై కూడా అవగాహన కల్పించారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుళ్లు రామంచ తిరుపతి, శేషరావు, పోలీసు సిబ్బంది ప్రభాకర్, సాయిలు పాటలు, ప్రసంగాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు డబ్ల్యూపీసీ సౌజన్య, పీసీ భూమయ్య, పీసీ రాజేందర్ పాల్గొన్నారు. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రాంపై కేంద్రమంత్రితో చర్చించిన సీఎం రేవంత్

హైదరాబాద్,తెలుగు గళం: అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రాం కింద తెలంగాణలో టీ–ఫైబర్ ప్రాజెక్టు అమలుపై కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పలు కీలక అంశాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి బలమైన హైస్పీడ్ ఇంటర్నెట్ అందించాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రాం అమలుకు సంబంధిత ఒప్పందాన్ని త్వరితగతిన కుదుర్చుకోవడం, పెండింగ్‌లో ఉన్న నిధుల విడుదల వేగవంతం తదితర అంశాలపై చర్చించారు. మండలం నుంచి గ్రామ పంచాయతీ రింగ్ నెట్‌వర్క్ ఆస్తులను డిజిటల్ భారత్ నిధికి బదిలీ చేసేందుకు స్పష్టమైన విధానం ఏర్పాటు చేయడంపై కేంద్రమంత్రితో సీఎం ప్రస్తావించారు. దీనిపై సింధియా సానుకూలంగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలుగా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

# అది ఒక విచిత్ర అనుభవం



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొని, తన షూటింగ్ రోజుల్లో ఎదురైన ఒక విచిత్రమైన అనుభవాన్ని పంచుకుంది. సినిమా రంగంలో ఉండే గ్లామర్ వెనుక హీరోయిన్లు పడే కష్టాలు ఎలా ఉంటాయో చెప్పే క్రమంలో ఆమె ఈ ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టింది. "నేను ఒక సినిమా షూటింగ్ కోసం ప్రపంచ వింతలలో ఒకటైన జోర్డాన్‌లోని చారిత్రాత్మక ప్రదేశం పెట్రాకు వెళ్లాను. అక్కడ ఒక బ్యూటిఫుల్ సాంగ్ షూట్ చేస్తున్నారు. అయితే నేను చిత్రీకరణ చేస్తున్న ప్రదేశం నుంచి బాత్రూమ్ చాలా దూరంలో ఉంది. ఆ సమయంలో నాకు అత్యవసరంగా బాత్రూమ్ వెళ్లాల్సి వచ్చింది. అంత దూరం వెళ్లే పరిస్థితి లేకపోవడంతో, చుట్టుపక్కల చూసి వేరే దారి లేక అక్కడ ఉన్న ఒక పాత సమాధి మీద మూత్రం పోశాను. అది నా జీవితంలో జరిగిన అత్యంత విచిత్రమైన, అలాగే ఇబ్బందికరమైన సంఘటన" అని చెప్పుకొచ్చింది.

ఆ తర్వాత ఆ ప్రదేశం ప్రాముఖ్యత తెలిసి తనకు చాలా బాధగా అనిపించిందని కూడా ఆమె ఎమోషనల్ అయ్యింది. ఈ విషయం బయటకు రావడంతో సోషల్ మీడియాలో నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరేమో అంతటి చారిత్రాత్మక కట్టడంపై అలా చేయడం తప్పు అని కామెంట్స్ చేస్తుంటే.. మరికొందరు మాత్రం షూటింగ్ స్పాట్స్‌లో ఆడవారికి కనీస సౌకర్యాలు ఉండవని, ఆ అత్యవసర పరిస్థితిలో ఆమె అలా చేయడంలో తప్పులేదంటూ కాజల్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. ఇక కాజల్ అగర్వాల్ సినిమాల విషయానికొస్తే.. ఆమె ప్రస్తుతం వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ బిజీగా గడుపుతోంది. 'ది ఇండియా స్టోరీ, రామాయణ' వంటి భారీ ప్రాజెక్ట్స్‌లో కీలక పాత్రలో కనిపించనుంది. షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాలు థియేటర్స్‌లో విడుదల అయ్యేందుకు సిద్ధమవుతున్నాయి.

# ఆగస్ట్ రేస్‌లో మాస్ మహారాజా



మాస్ మహారాజా రవితేజ బాక్సాఫీస్ వద్ద సరైన సాలిడ్ కమ్‌బ్యాక్ కోసం గట్టిగా ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో రవితేజ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ రస్టిక్ యాక్షన్ ఎమోషనల్ డ్రామా 'ఇరుముడి'. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇండస్ట్రీ వర్గాల్లో భారీ అంచనాలు ఉన్నాయి. తాజా సమాచారం ప్రకారం ఈ పవర్‌ఫుల్ కమ్‌బ్యాక్ మూవీని భారీ స్థాయిలో ఆగస్ట్ 2026 లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఆగస్ట్ నెలలో ఉండే లాంగ్ వీకెండ్స్, పండుగ సెలవులను క్యాష్ చేసుకునేలా రిలీజ్ డేట్‌ను లాక్ చేయాలని చూస్తున్నారు.

ఈ సినిమాలో రవితేజ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో అయ్యప్ప స్వామి భక్తుడిగా కనిపించబోతున్నాడు మాస్ మహారాజా. తండ్రీ కూతుళ్ల మధ్య సాగే సున్నితమైన ఎమోషన్స్, హై-వోల్టేజ్ యాక్షన్ ఎలిమెంట్స్, మరియు దైవికమైన అంశాల చుట్టూ ఈ చిత్ర కథాంశం తిరగనుంది. రవితేజ సరసన తమిళ బ్యూటీ ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా జి.వి. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇందులో ఒక ప్రత్యేకమైన ఓల్డ్ ఏజ్ గెటప్‌లో రవితేజ కనిపించే సీన్స్ హైలెట్ గా నిలవనున్నాయి. అలాగే సూపర్ హిట్ భక్తి గీతం 'విల్లాలి వీరుడు' సాంగ్ రీమేక్ కూడా ఉండబోతోందని వస్తున్న వార్తలు సినిమాపై హైప్‌ను మరింత పెంచేస్తున్నాయి. మరి ఈ సరికొత్త రస్టిక్ యాక్షన్ అస్త్రంతో రవితేజ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తారో తన సాలిడ్ కమ్‌బ్యాక్‌ను ఎలా చాటుకుంటారో చూడాలి.

# అదిగో విశ్వంభర.. ఇదిగో రిలీజ్



ఈ ఏడాది ఆరంభంలోనే 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకున్నారు మెగాస్టార్ చిరంజీవి. ఇదే జోష్‌లో తదుపరి చిత్రాన్ని దర్శకుడు బాబీ దర్శకత్వంలో పట్టాలెక్కించేశారు. రీసెంట్‌గా గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ సినిమా మరుసటి రోజు నుంచే షూటింగ్ మొదలుపెట్టుకుని ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. కానీ అప్పుడెప్పుడో మొదలైన మెగాస్టార్ 'విశ్వంభర' పరిస్థితేంటి? ఏంటి అంటే క్లారిటీ లేకుండాపోయింది. చెప్పాలంటే మెగా అభిమానులు ఈ సోషియో ఫాంటసీ చిత్రాన్ని దాదాపుగా మర్చిపోయే పరిస్థితి ఏర్పడింది.

'బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాపై మొదట్లో భారీ అంచనాలు ఉండేవి. కానీ గ్రాఫిక్స్ వర్క్ డిలే కారణంగా గత కొంత కాలంగా ఈ ప్రాజెక్ట్ ఊసే వినిపించడం లేదు. ఆ మధ్యన సమ్మర్‌లో రిలీజ్ చేస్తామని చెప్పుకొచ్చారు మేకర్స్. కానీ ఇప్పుడు సమ్మర్ సీజన్ కూడా వెళ్లిపోతోంది అయినా కూడా ఇంతవరకు విడుదల తేదీపై ఎలాంటి క్లారిటీ లేకపోవడం గమనార్హం. కనీసం సినిమా రిలీజ్ ఎప్పుడు? టీజర్ లేదా సాంగ్స్ అప్‌డేట్స్ ఎప్పుడు? అనే కనీస సమాచారం కూడా ఇవ్వకపోవడంతో మెగా ఫ్యాన్స్ తీవ్ర నిరాశలో ఉన్నారు. దీనివల్ల ఈ సినిమా బజ్ క్రమంగా తగ్గిపోతోందని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ సినిమా కేవలం VFX పనుల వల్ల ఆలస్యమవుతోందా? లేక మరేదైనా కారణమా అనేది? హాట్ టాపిక్‌గా మారింది. మరి 'విశ్వంభర' పరిస్థితేంటో మేకర్స్‌కే తెలియాలి.

# అనుకోకుండా వచ్చింది..
## జీవితాన్నే మార్చేసింది

సెకండ్స్ ఇన్నింగ్స్‌లో వైవిధ్యమైన పాత్రలు ఎంచుకుంటూ వరుస సినిమాలు చేస్తున్న నటుడు సునీల్.. తాజాగా తన సినిమా 'కాటాలన్' ప్రమోషన్స్‌లో పాల్గొని 'పుష్ప'లో పాత్రపై ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. అల్లు అర్జున్ 'పుష్ప' సినిమాలో మంగళం శ్రీను పాత్రలో కనిపించిన సునీల్ తన యాక్టింగ్‌తో ఫుల్ పాపులారిటీ దక్కించుకున్నాడు. ఈ సక్సెస్‌పై సునీల్ మాట్లాడుతూ.. 'సుకుమార్ నుంచి నాకు వచ్చిన సర్‌ప్రైజింగ్ పాత్ర 'పుష్ప'లో మంగళం శ్రీను. ఈ సినిమా తర్వాత నా జీవితం ఊహించని విధంగా మారిపోయింది. దీంతో ఇతర ఇండస్ట్రీ దర్శకులు కూడా నన్ను సరికొత్త కోణంలో చూడటం స్టార్ట్ చేశారు. ఈ బ్రేక్‌తో 'జైలర్'లో ఆఫర్ వచ్చింది. ఇప్పుడు తమిళ సినిమా కాటాలన్‌లో 'మారి' అనే పవర్ ఫుల్ పాత్ర వచ్చింది. చాలా కాలం తర్వాత, నాకు ఎంతో సంతృప్తినిచ్చే ఒక పాత్ర లభించింది. ఇప్పుడు, వివిధ భాషల నుండి నాకు వైవిధ్యభరితమైన పాత్రలు వస్తున్నాయి. ప్రస్తుతం ఒక నటుడిగా, నా ఈ ప్రయాణాన్ని నేను పూర్తిగా ఆస్వాదిస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చాడు.



# 'ఎల్లమ్మ'లో హీరోయిన్‌గా
# మమితా బైజు?



తెలుగు సినిమా పరిశ్రమలో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్లలో ఒకరిగా కొనసాగుతున్న దేవిశ్రీ ప్రసాద్ 'ఎల్లమ్మ' చిత్రంతో హీరోగా పరిచయం కాబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు 'బలగం' వేణు దర్శకత్వం వహించనుండగా, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించనున్నారు. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చి చాలా కాలమే అయినప్పటికీ, రెగ్యులర్ షూటింగ్ మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. హీరోయిన్ ఎంపిక ఆలస్యం కావడమే షూటింగ్ వాయిదాకు ప్రధాన కారణమని గతంలో వార్తలు వచ్చాయి. ఈ సినిమాలో మంచి క్రేజ్ ఉన్న హీరోయిన్‌ను తీసుకోవాలని మేకర్స్ భావించినట్లు, అందులో భాగంగా కీర్తి సురేష్, మృణాల్ ఠాకూర్ వంటి పలువురు హీరోయిన్లను సంప్రదించినా వారు ఈ ప్రాజెక్ట్‌కు నో చెప్పినట్లు ప్రచారం జరిగింది.

దీంతో చిత్రబృందం హీరోయిన్ ఎంపికపై దృష్టి పెట్టినట్లు అదే కారణంతో సినిమా షూటింగ్ ఆలస్యం అవుతోందని టాక్ వినిపించింది. ఇక ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం వరుస అవకాశాలతో ఫుల్ జోష్‌లో దూసుకుపోతున్న మమితా బైజును ఈ సినిమాలో హీరోయిన్‌గా తీసుకోవాలని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఆమెతో చర్చలు కూడా జరుపుతున్నట్లు సమాచారం. అన్నీ అనుకున్నట్లు జరిగితే 'ఎల్లమ్మ' చిత్రంలో దేవిశ్రీ ప్రసాద్ సరసన మమితా బైజు హీరోయిన్‌గా కనిపించే అవకాశం ఉందని టాలీవుడ్ వర్గాల్లో వార్తలు వైరల్ అవుతున్నాయి.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.